


RNI : APBIL/2023/86665

# రాయల్ జర్నలిజం

ద్వి భాషా దినపత్రిక

ROYAL JOURNLISAM

గుంటూరు, సంపుటి : 03 సంచిక : 17 | ఆదివారం 24 - 8 - 2025 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | పేజీలు : 8 | వెల : రూ.2-00

GUNTUR VOL-03 ISSUE - 17 CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO 24 SUNDAY AUGUST 2025 PAGES : 8 Rs :2-00


# "వదల బొమ్మాళీ" అంటున్న వైసీపీని భూస్థాపితం చేయాలి

- పెద్దాపురం సభలో చంద్రబాబు ఫైర్
- పెద్దాపురంలో సీఎం చంద్రబాబు పర్యటన
- వైసీపీ చేసేవి విష రాజకీయాలంటూ విమర్శలు
- ఫేక్ ప్రచారాలే వైసీపీ సిద్ధాంతం అని ఆగ్రహం
- రాష్ట్రానికి పెట్టుబడులు రాకుండా కుట్రలు చేస్తున్నారని ఆరోపణలు



అమరావతి: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఫేక్ ప్రచారాలు, రౌడీయిజం, తప్పుడు విధానాలనే సిద్ధాంతాలుగా చేసుకుని పనిచేస్తోందని, వారిది విషపూరిత రాజకీయమని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. పెద్దాపురంలో జరిగిన ఓ బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ, గత పదేళ్లలో వైసీపీ అనుసరించిన కుట్రపూరిత రాజకీయాలను పది కీలక సంఘటనలతో ప్రజల ముందుంచారు. ఎన్నికల్లో ఘోర పరాజయం పాలైనా వైసీపీ తీరు మారలేదని, 'అరుంధతి' సినిమాలో భూతంలా 'నిన్ను వదల బొమ్మాళీ' అంటూ మళ్లీ ప్రజలను పీడించేందుకు ప్రయత్నిస్తోందని, అలాంటి పార్టీని పూర్తిగా భూస్థాపితం చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు.

**పదేళ్లలో పది కుట్రలు :** గత దశాబ్ద కాలంలో రాష్ట్ర ప్రజలు ఎలాంటి క్రిమినల్ రాజకీయాలను చూశారో అర్థం చేసుకోవడానికి పది ఉదాహరణలు చాలని చంద్రబాబు అన్నారు. "వివేకానంద రెడ్డి హత్య కేసు దేశ రాజకీయాల్లోనే ఒక కేస్ స్టడీ. సొంత బాబాయిని హత్య చేసి, ఆ నెపాన్ని ఇతరులపై నెట్టి ఎన్నికల్లో లబ్ధి పొందలేదా?" అని ప్రశ్నించారు. అదేవిధంగా, ప్రతిపక్షంలో ఉన్నప్పుడు 'కోడి కత్తి' డ్రామా, అధికారంలోకి వచ్చాక విజయవాడలో 'గులకరాయి' దాడి నాటకంతో హత్యాయత్నం జరిగిందంటూ ఎన్నికల ముందు సానుభూతి కోసం ప్రయత్నించారని ఆరోపించారు.పోలవరం ప్రాజెక్టు విషయంలో వైసీపీ ప్రభుత్వ అసమర్థత, అహంకారం వల్ల డయాఫ్రమ్ వాల్ కొట్టుకుపోయిందని, కానీ ఆ నిందను కూడా తమపైనే మోపారని విమర్శించారు. 2024 ఎన్నికల సమయంలో వాలంటీర్ల ద్వారా పింఛన్ల పంపిణీని అడ్డుకుని, మండుటెండల్లో 16 మంది వృద్ధుల మరణానికి కారణమై, ఆ పాపాన్ని కూడా తన ఖాతాలో వేయాలని చూశారని మండిపడ్డారు.

**అధికారం కోల్పోయినా మారని తీరు :** ఇటీవలి ఎన్నికల తీర్పుతో ప్రజలు పాతాళానికి తొక్కేసినా వైసీపీ బుద్ధి మారలేదని చంద్రబాబు అన్నారు. ఓటమి తర్వాత జగన్మోహన్ రెడ్డి చేస్తున్న పరామర్శ యాత్రలు కూడా రాజకీయ డ్రామాలేనని విమర్శించారు. "పరామర్శ యాత్రల పేరుతో తమ వాహనంతోనే సింగయ్య అనే కార్యకర్తను తొక్కించి చంపేశారు. ఆ వీడియో బయటకు వచ్చేవరకు నిజాన్ని దాచిపెట్టారంటే వారు ఎంతటి క్రిమినల్స్ అనేది అర్థం చేసుకోవచ్చు" అని అన్నారు. నెల్లూరు పర్యటనలో జనం లేక వెలవెలబోతే, పాత బంగారుపాళ్యం సభ వీడియోను మిక్స్ చేసి జనం ఎగబడుతున్నట్టుగా ఫేక్ వీడియోలు సృష్టించారని ఆరోపించారు.

**రాష్ట్ర ప్రతిష్ఠకు నష్టం** అమరావతి రాజధానిపై వైసీపీ నిరంతరం విషం చిమ్ముతోందని, రాజధాని మునిగిపోయిందంటూ తప్పుడు ప్రచారం చేస్తూ రాష్ట్ర బ్రాండ్ ఇమేజ్‌ను దెబ్బతీస్తున్నారని చంద్రబాబు ఆవేదన వ్యక్తం చేశారు. "రాజధాని మునగలేదు, వైసీపీనే రాజకీయంగా పూర్తిగా మునిగిపోయింది" అని ఎద్దేవా చేశారు. తాము అధికారంలో ఉన్నప్పుడు కంపెనీలను రాష్ట్రం నుంచి తరిమికొట్టిన వైసీపీ నేతలు, ఇప్పుడు ప్రతిపక్షంలో ఉంటూ రాష్ట్రానికి పెట్టుబడులు రాకుండా సంస్థలకు లేఖలు రాస్తున్నారని తీవ్ర ఆరోపణలు చేశారు.ప్రస్తుతం పింఛన్ల వెరిఫికేషన్ జరుగుతుంటే, నాలుగు లక్షల పింఛన్లు తీసేశారంటూ మరో దుష్ప్రచారానికి తెరలేపారని అన్నారు. "వారి హయాంలో వేలమంది అనర్హులకు, పార్టీ కార్యకర్తలకు పింఛన్లు ఇచ్చారు. వాటిని మాత్రమే తొలగిస్తాం. అర్హులైన ఒక్కరి పింఛను కూడా తీసేది లేదు" అని ఆయన స్పష్టం చేశారు.సోషల్ మీడియాలో ఒక తప్పుడు పోస్టు పెట్టడం, దాన్ని తమ అనుకూల మీడియా ద్వారా విస్తృతంగా ప్రచారం చేయడమే వైసీపీ రాజకీయమని చంద్రబాబు విమర్శించారు. తమది అభివృద్ధి, సంక్షేమం, విజన్‌తో కూడిన రాజకీయమైతే, వైసీపీది అనర్థం, సంక్షోభం, క్రిమినల్ రాజకీయమని అభివర్ణించారు. ఇలాంటి పార్టీ రాష్ట్రానికి అవసరం లేదని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు.

## టారిఫ్‌ల అనిశ్చితి వేళ.. అమెరికాకు పోస్టల్ సర్వీసులు నిలిపివేత



న్యూఢిల్లీ : అమెరికాకు అన్నిరకాల పోస్టల్ సేవలను భారత్ నిలిపివేసింది . అయితే ఇది తాత్కాలికమేనని పోస్టల్ విభాగం వెల్లడించింది.ఈ నెలాఖరులో అమల్లోకి వచ్చే కస్టమ్ నిబంధనల కారణంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది. ఆగస్టు 25 నుంచి ఈ సేవలు నిలిచిపోనున్నాయి.జులై 30న అమెరికా యంత్రాంగం జారీచేసిన ఉత్తర్వుల ప్రకారం.. 800 డాలర్ల విలువైన వస్తువులపై ఉన్న పన్ను మినహాయింపులను ఉపసంహరించుకుంది. ఫలితంగా అమెరికాకు వెళ్లే అన్ని పోస్టల్ సర్వీసులకు వాటి విలువతో సంబంధం లేకుండా సుంకాలకు లోబడి ఉంటాయని అధికారులు వెల్లడించారు. ఈ నేపథ్యంలోనే తాజా ప్రకటన వచ్చింది. 100 డాలర్ల విలువైన గిఫ్ట్ ఐటెమ్స్, లేఖలు, దస్త్రాలకు మాత్రం సుంకాల నుంచి మినహాయింపు కొనసాగుతోంది.అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సుంకాల మోత మోగిస్తున్నారు. మిత్రదేశం భారత్‌ను వదల్లేదు. రష్యా చమురు కొనుగోలు చేస్తుందన్న కారణంతో భారత్‌పై అమెరికా అధ్యక్షుడు అదనపు సుంకాలు విధించిన విషయం తెలిసిందే. ఆగస్టు 27 నుంచి 50శాతం సుంకాలు అమల్లోకి రానున్న నేపథ్యంలో.. వీటి గడువును ట్రంప్ పొడిగిస్తారని తాను ఆశించడం లేదని వైట్‌హౌస్ వాణిజ్య సలహాదారు పీటర్ నరావో ఇప్పటికే పేర్కొన్నారు. గతంలో ట్రంప్ ప్రకటించినట్లుగా వచ్చే వారం కొత్త టారిఫ్ అమల్లోకి వచ్చే అవకాశం ఉందన్నారు.అయితే ఈ సుంకాల వసూళ్లకు సంబంధించి యూఎస్ కస్టమ్స్ అండ్ బోర్డర్ ప్రొటెక్షన్ వద్ద కచ్చితమైన మార్గదర్శకాలు లేవు. ఈ అనిశ్చితి నేపథ్యంలో ఆగస్టు 25 తర్వాత అమెరికాకు వచ్చే పోస్టల్ కన్‌సైన్‌మెంట్లను స్వీకరించలేమని విమానయాన సంస్థలు పేర్కొన్నాయి. దీంతో యూఎస్‌కు పంపే పోస్టల్ పార్శిళ్ల బుకింగ్‌లను డిపార్ట్‌మెంట్ ఆఫ్ పోస్ట్ తాత్కాలికంగా నిలిపివేసింది . ఇప్పటికే బుకింగ్ పూర్తిచేసినవారికి రీఫండ్ సౌలభ్యం ఉంది. అలాగే సేవల పునరుద్ధరణకు కృషి చేస్తున్నామని వెల్లడించింది.

## భారత్-పాక్ మధ్యవర్తిత్వంపై ట్రంప్ వ్యాఖ్యలు... జైశంకర్ కీలక వ్యాఖ్యలు

భారత్-పాక్ మధ్యవర్తిత్వంపై ట్రంప్ వాదనల ఖండన: ట్రంప్ వ్యాఖ్యలను కొట్టిపారేసిన విదేశాంగ మంత్రి జైశంకర్
పాక్‌తో వ్యవహారాల్లో మూడో వ్యక్తి జోక్యం అంగీకరించబోం: 50 ఏళ్లుగా ఇదే భారత విధానమని స్పష్టీకరణ
దేశ ప్రయోజనాల విషయంలో ప్రభుత్వం చాలా స్పష్టంగా ఉంది: రైతుల ప్రయోజనాలు, దేశ సార్వభౌమత్వంపై రాజీ లేదు



అమరావతి: భారత్, పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతలను తగ్గించేందుకు తాము మధ్యవర్తిత్వం చేశామంటూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన వ్యాఖ్యలను భారత విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ తీవ్రంగా ఖండించారు. పాకిస్థాన్‌తో ద్వైపాక్షిక సంబంధాల్లో మూడో దేశం జోక్యాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించబోమని ఆయన స్పష్టం చేశారు.ఢిల్లీలో జరిగిన 'ఎకనామిక్ టైమ్స్ వరల్డ్ లీడర్స్ ఫోరమ్ 2025' సదస్సులో ఆయన మాట్లాడుతూ, ఈ ఏడాది మే నెలలో భారత్-పాక్ మధ్య నాలుగు రోజుల పాటు నెలకొన్న ఉద్రిక్తతల సమయంలో అమెరికా జోక్యం చేసుకుందని ట్రంప్ పదేపదే చెబుతున్న మాటల్లో నిజం లేదని తేల్చిచెప్పారు. "పాకిస్థాన్‌తో మా సంబంధాల్లో మధ్యవర్తిత్వాన్ని మేం అంగీకరించబోమని 1970ల నుంచి, అంటే దాదాపు 50 ఏళ్లుగా దేశంలో ఒక జాతీయ ఏకాభిప్రాయం ఉంది" అని జైశంకర్ అన్నారు.భద్రత, ఆర్థిక సహకారం వంటి రంగాల్లో అమెరికా-పాకిస్థాన్ సంబంధాలు మళ్లీ బలపడుతున్న తరుణంలో జైశంకర్ ఈ వ్యాఖ్యలు చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఇటీవలి కాలంలో పాకిస్థాన్ ఆర్మీ చీఫ్ జనరల్ అసిమ్ మునీర్ రెండుసార్లు అమెరికాలో పర్యటించారు. ఈ పర్యటనల్లో వాణిజ్యం, ఆర్థికాభివృద్ధి, క్రిప్టోకరెన్సీ నిబంధనల వంటి అంశాలపై చర్చలు జరిగినట్లు తెలుస్తోంది.ఈ సందర్భంగా జైశంకర్, దేశ ప్రయోజనాల విషయంలో తమ ప్రభుత్వ వైఖరిని కూడా స్పష్టం చేశారు. "రైతుల ప్రయోజనాలు, దేశ వ్యూహాత్మక స్వయంప్రతిపత్తి, మధ్యవర్తిత్వ వ్యతిరేకత వంటి అంశాల్లో ఈ ప్రభుత్వం చాలా నిక్కచ్చిగా ఉంది" అని ఆయన అన్నారు. తమ ప్రభుత్వ విధానాలను వ్యతిరేకించే వారు, ఆ విషయాన్ని భారత ప్రజలకు ధైర్యంగా చెప్పాలని ఆయన సవాల్ విసిరారు. "రైతుల ప్రయోజనాలను కాపాడటానికి మీరు సిద్ధంగా లేరని ప్రజలకు చెప్పండి. వ్యూహాత్మక స్వయంప్రతిపత్తికి మీరు విలువ ఇవ్వరని చెప్పండి. మేం మాత్రం వీటికి కట్టుబడి ఉంటాం. వాటిని కాపాడుకోవడానికి ఏం చేయాలో అది చేస్తాం" అని జైశంకర్ గట్టిగా చెప్పారు.

## సుధాకర్ రెడ్డి గారి ఆత్మకు శాంతి చేకూరాలి: పవన్ కల్యాణ్



అమరావతి: సీపీఐ సీనియర్ నేత, మాజీ పార్లమెంట్ సభ్యుడు సురవరం సుధాకర్ రెడ్డి గత రాత్రి కన్నుమూసిన సంగతి తెలిసిందే. ఆయన మృతి పట్ల జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ విచారం వ్యక్తం చేశారు. సుధాకర్ రెడ్డి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, ఆయన కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ స్పందిస్తూ, సుధాకర్ రెడ్డి సేవలను గుర్తుచేసుకున్నారు. విద్యార్థి దశ నుంచే పోరాట పంథాను ఎంచుకున్న ఆయన, చివరి వరకు ప్రజల కోసమే పనిచేశారని కొనియాడారు. ముఖ్యంగా రైతులు, కార్మికుల సమస్యలపై ఆయన బలంగా గళం వినిపించారని వివరించారు. లోక్ సభ సభ్యుడిగా దేశానికి, తన ప్రాంతానికి విశేష సేవలందించారని పేర్కొన్నారు.నల్గొండ ప్రాంతంలో ఫ్లోరోసిస్ మహమ్మారి, సాగునీటి కొరత, కరవు పరిస్థితులపై సుధాకర్ రెడ్డి చేసిన పోరాటాలు చిరస్మరణీయమని పవన్ కల్యాణ్ అన్నారు. మూడు పర్యాయాలు సీపీఐ జాతీయ కార్యదర్శిగా బాధ్యతలు నిర్వర్తించిన ఆయన మరణం కమ్యూనిస్టు ఉద్యమానికి తీరని లోటని అభిప్రాయపడ్డారు. ఆయన లేని లోటు పూడ్చలేనిదని, ఆయన కుటుంబానికి మనోధైర్యం ప్రసాదించాలని భగవంతుడిని కోరుకుంటున్నట్లు తెలిపారు.

## భవిష్యత్తులో పెరోల్ కోసం ఎవరికీ సిఫారసు చేయను..

## నాకు ఇదో గుణపాఠం: కోటంరెడ్డి



అమరావతి: రౌడీషీటర్ శ్రీకాంత్ పెరోల్ వ్యవహారంలో వైసీపీ తనపై ఉద్దేశపూర్వకంగా దుష్ప్రచారం చేస్తోందని నెల్లూరు టీడీపీ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి మండిపడ్డారు. ఈ వివాదం తనకు ఒక గుణపాఠం నేర్పిందని, భవిష్యత్తులో ఎవరికీ పెరోల్ కోసం సిఫారసు లేఖలు ఇచ్చే ప్రసక్తే లేదని ఆయన ప్రకటించారు. నెల్లూరులో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన ఈ అంశంపై పూర్తి వివరణ ఇచ్చారు.శ్రీకాంత్ తండ్రి, సోదరుడు తనను కలిసి అభ్యర్థించడంతో ఒక ప్రజాప్రతినిధిగా సిఫారసు లేఖ ఇచ్చానని కోటంరెడ్డి తెలిపారు. ఇలాంటి లేఖలు ఇవ్వడం సాధారణమేనని, తుది నిర్ణయం అధికారులే తీసుకుంటారని స్పష్టం చేశారు. "నేను ఇచ్చిన లేఖను అధికారులు జులై 16వ తేదీనే తిరస్కరిస్తూ సమాచారం పంపారు. ఆ తర్వాత 14 రోజులకు, అంటే జులై 30న శ్రీకాంత్‌కు పెరోల్ మంజూరు చేశారు. నా లేఖను తిరస్కరించిన తర్వాత పెరోల్ ఎలా వచ్చిందో విచారణ జరిపించాలి" అని ఆయన డిమాండ్ చేశారు. హెూంమంత్రి ఈ విషయంపై విచారణ జరిపిస్తున్నామని చెప్పడాన్ని స్వాగతిస్తున్నట్లు తెలిపారు.గతంలో వైసీపీ హయాంలో ఇదే శ్రీకాంత్‌కు అప్పటి ఎమ్మెల్యేలు చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, కిలివేటి సంజీవయ్య సిఫారసు లేఖలు ఇచ్చారని, వాటి ఆధారంగానే అప్పుడు పెరోల్ మంజూరైందని కోటంరెడ్డి గుర్తుచేశారు. "సిఫారసు లేఖలు ఇవ్వడమే నేరంగా చిత్రీకరిస్తున్న వైసీపీ నేతలు, వారు అధికారంలో ఉన్నప్పుడు శ్రీకాంత్‌ను ఎలా బయటకు తెచ్చారో సమాధానం చెప్పాలి. ఎమ్మెల్యేలు లేఖలు ఇవ్వడాన్ని నేను తప్పుపట్టను, కానీ ఇప్పుడు నాపై బురద చల్లడం సరి కాదు" అని ఆయన అన్నారు. ప్రతి అంశమూ రాజకీయ జీవితంలో ఒక గుణపాఠమేనని, ఇకపై ఇలాంటి విషయాల్లో ఆచితూచి వ్యవహరిస్తానని ఆయన పేర్కొన్నారు.

రాయల్ జర్నలిజం
ROYAL JOURNLISAM

# గ్రామాల అభ్యున్నతే లక్ష్యంగా ప్రగతిబాట

**-ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు**
**-పీఎం ఎజీవై నిధులు రూ.80 లక్షల మంజూరు**
**-సిసి రోడ్ల,డ్రైన్లు , మౌలిక వసతులకల్పన**



రాయల్ జర్నలిజం పర్చూరు,ఆగస్టు 23 : గ్రామాలను ప్రగతి బాటలో నిలపడమే లక్ష్యంగా అభివృద్ధి పనులు చేస్తున్నట్లు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు. ప్రధానమంత్రి ఆదర్స్ గ్రామ యోజన లో భాగంగా పర్చూరు నియోజకవర్గం. లోని గ్రామాల అభివృద్ధి కోసం నిధులు కేటాయించినట్లు ఎమ్మెల్యే ఏలూరి తెలిపారు. ప్రధానమంత్రి ఆదర్స్ గ్రామ యోజన కింద 19 పనులకు మొత్తం రూ.80 లక్షలు మంజూరు చేస్తూ జిల్లా కలెక్టర్ వెంకటమురళి ఉత్తర్వులు జారీ చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు. గ్రామాల ప్రగతి, సౌకర్యాల విస్తరణ, మౌలిక వసతుల బలోపేతం లక్ష్యంగా నిధులు విడుదల చేసినట్లు తెలిపారు. స్థానిక ప్రజలకు మరింత సౌలభ్యం కల్పించేలా సిసి రోడ్లు ,డ్రైన్లు, ఇతర మౌలిక వసతులు కల్పించేలా చర్యలు చేపట్టినట్లు వెల్లడించారు. అభివృద్ధి పనులు త్వరితగతిన ప్రారంభమయ్యేలా, నాణ్యతా ప్రమాణాలు పాటించాలని సంబంధిత శాఖల అధికారులను ఎమ్మెల్యే ఏలూరి ఆదేశించారు. పర్చూరు నియోజకవర్గంలో ఇంకొల్లు మండలంలో, భీమవరం గ్రామానికి 04 వర్క్ లకు, రూ.20 లక్షలు, యద్దనపూడి మండలంలో, యనమదల గ్రామానికి 06 వర్క్ లకు, రూ.20 లక్షలు,చిన్నగంజాం మండలంలో, సంతరావూరు గ్రామానికి 04 వర్క్ లకు, రూ.20 లక్షలు మంజూరు అయినట్టు తెలిపారు. ఈ నిధులతో సురక్షిత మంచినీరు, అంగన్వాడీ బిల్డింగ్ నిర్మాణం,పర్చూరు మండలంలో, దేవరపల్లి గ్రామానికి 05 వర్క్ లకు, రూ.20 లక్షలతో సిసి రోడ్లు, డ్రైన్ల నిర్మాణ పనులు చేపడుతున్నట్టు ఎమ్మెల్యే ఏలూరి తెలిపారు.

# ఏడాది పాటు బ్లాక్ బర్లీ పొగాకు సాగు నిషేధం: జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి

రాయల్ జర్నలిజం (బాపట్ల) ఆగష్టు 23 : బ్లాక్ బర్లీ, వైట్ బర్లీ పొగాకు పంట సాగును తాత్కాలికంగా నిషేధించినట్లు జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. ఆ మేరకు జిఓ ఆర్ టి నెంబర్ 740 ఉత్తర్వులను ప్రభుత్వం అధికారికంగా జారీ చేసిందన్నారు. వ్యవసాయ, రెవెన్యూ, పోలీస్ శాఖల అధికారులతో స్థానిక కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నుంచి శనివారం ఆయన వీక్షణ సమావేశం నిర్వహించారు. ఏడాది పాటు పొగాకు సాగు



నిషేధించినట్లు కలెక్టర్ ప్రకటించారు. రైతులంతా ప్రత్యామ్నాయ పంటలవైపు దృష్టి సారించాలన్నారు. ప్రస్తుతం బ్లాక్ బర్లీ పొగాకు సంక్షోభంలో ఉన్న పరిస్థితులను పరిగణనలోకి తీసుకుని ప్రభుత్వం తాత్కాలికంగా నిషేధాజ్ఞలు విధించిందన్నారు. ఈ విషయాలపై అన్ని గ్రామాలలో టామ్ టామ్ వేయించాలన్నారు. పొగాకు పంట వేయకుండా రైతులకు అవగాహన కల్పించాలన్నారు. గ్రామ, మండల, డివిజన్, జిల్లా స్థాయిలో ఎన్ఫోర్స్మెంట్ టీములను నియమించామన్నారు. జిల్లా స్థాయి కమిటీలో జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ, సంయుక్త కలెక్టర్, వ్యవసాయ శాఖ అధికారి, వైద్య ఆరోగ్యశాఖ అధికారి, లా అధికారి పనిచేస్తారన్నారు. నియమించిన బృందాలు క్షేత్రస్థాయిలో నిరంతరం నిఘా ఉంచాలన్నారు. ఒక్క ఎకరా పొగాకు పంట వేయకుండా చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత వ్యవసాయ శాఖ అధికారులు, ఎన్ఫోర్స్మెంట్ అధికారులపై ఉందన్నారు. ఎక్కడైనా రహస్యంగా వైట్ బర్లీ, బ్లాక్ బర్లీ పొగాకు పంటలు వేస్తే వెంటనే పెరికి వేయాలన్నారు. నర్సరీలలో పొగనారు వేసినా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. పొగాకు రైతులు ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయడానికి అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. రైతులు ఏడాది పాటు పొగాకు పంట వేయరాదని సూచించారు. బ్లాక్ బర్లీ పొగాకు పంటను 1,500 టన్నులు మార్క్ ఫెడ్ ద్వారా కనుగోలు చేశామన్నారు. పంటల సాగును దృష్టిలో ఉంచుకుని రైతుల కొరకు ఎరువులు, పురుగు మందులు సమృద్ధిగా ఉంచామని కలెక్టర్ చెప్పారు. గ్రామాలలో ఎరువుల కృత్రిమ కొరత సృష్టించడానికి వ్యాపారులు ప్రయత్నిస్తే క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నల్ల బజారు పూర్తిగా అరికట్టాలన్నారు. తహసిల్దార్, వ్యవసాయ శాఖ అధికారి, ఏ ఎస్ ఐ లను ఎన్ ఫోర్స్ మెంట్ టీమ్ లుగా నియమించామన్నారు. 25 బృందాలను నియమించగా ఎరువుల దుకాణాలన్ని తనిఖీలు



చేయాలన్నారు. ఎరువులు అక్రమంగా నిల్వలు ఉంటే తక్షణమే కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. నియమించిన బృందాలన్నీ వారంలోగా నివేదిక సమర్పించాలన్నారు. యూరియా, డి ఏ పి ఎరువులు రైతులకు పూర్తిగా అందుబాటులో ఉన్నాయన్నారు. రైతులు ఎలాంటి ఆందోళన చెందరాద్దన్నారు. సహకార సంఘాలు, ప్రైవేట్ డీలర్లు ఎరువులను నిల్వ ఉంచితే ఊరుకునే ప్రసక్తి లేదన్నారు. నల్ల బజారును పూర్తిగా అరికట్టాలని ఆయన ఆదేశించారు. మండల స్థాయిలోని బృందాలను ఆర్డీవోలు, వ్యవసాయ శాఖ ఏడీలు నిరంతరం పర్యవేక్షించాలన్నారు. ఈ సమావేశంలో ఇంచార్జి సంయుక్త కలెక్టర్, డి ఆర్ ఓ జి.గంగాధర్ గౌడ్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సుబ్రహ్మణ్యేశ్వర రావు, ఏడి అన్నపూర్ణ, ఆర్డీవోలు, తహసిల్దార్లు, పోలీస్ అధికారులు, వ్యవసాయ శాఖ అధికారులు, సచివాలయాల వ్యవసాయ సహాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# యువ మేధకు చుక్కాని.. ఆర్టీఐహెచ్



విజయవాడ,ఆగస్టు 23 : యువ మేధస్సుకు పదునుపెట్టి, ఆపై ప్రోత్సహించి పరిశ్రమల స్థాపన దిశగా చేయిపట్టి నడిపించడంలో రతన్‌టాటా ఇన్నొవేషన్ హబ్ (ఆర్‌టీఐహెచ్) కీలకపాత్ర పోషిస్తుందని.. విజయవాడ స్పో క్ను విజయవంతంగా ముం దుకు తీసుకెళ్లడంలో టీమ్ - ఆర్‌టీఐహెచ్ కొత్త ఉత్సాహంతో ముందుకెళ్లాలని జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ అన్నారు.ఎనికేపాడులోని ఆర్‌టీఐహెచ్ స్పోక్ కార్యాలయానికి సంబంధించి సీఈవోగా జి.కృష్ణన్, ఇంక్యుబేషన్ హెడ్‌గా డి.రవితేజకు జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ కలెక్టరేట్‌లో శనివారం నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా జేసీ ఇలక్కియ.. సీఈవో, ఇంక్యుబేషన్ హెడ్‌లకు శుభాకాంక్షలు తెలియజేశారు. కొత్త ఆవిష్కరణలకు రాష్ట్రాన్ని వేదికగా తీర్చిదిద్దేందుకు అమరావతిలో రతన్‌టాటా ఇన్నొవేషన్ హబ్‌తో పాటు దీనికి అనుబంధానంగా విజయవాడతో పాటు రాష్ట్రంలో మొత్తం అయిదు ప్రాంతాల్లో స్పోక్స్‌లను గౌరవ ముఖ్యమంత్రి ప్రారంభించారని.. ఆర్‌టీఐహెచ్ స్ఫూర్తికి అనుగుణంగా అధికారులు, సిబ్బంది బృంద స్ఫూర్తితో పనిచేసి సంస్థను విజయవంతంగా ముందుకు తీసుకెళ్లాలని జేసీ ఇలక్కియ సూచించారు. కార్యక్రమంలో ఆర్‌టీఐహెచ్ సిబ్బంది పాల్గొన్నారు.

# బాపట్ల జిల్లా కేంద్రం బాపట్లే.... వేగేశన వాగ్దానం

**బాపట్ల జిల్లా మారినా...**
**జిల్లా కేంద్రం బాపట్ల కాకుండా పోయినా... నేను రాజీనామా చేస్తా .**
**వైసిపి వారి ప్రచారాలు నమ్మొద్దు...**




రాయల్ జర్నలిజం (బాపట్ల) ఆగష్టు 23 : ఇటీవల కాలం లో బాపట్ల జిల్లా తరలి వెళ్లిపోతు0దని, జిల్లా కేంద్రం గా చీరాల కానున0దంటూ వచ్చిన ప్రచారానికి శాసన సభ్యులు వేగేశన నరేంద్ర వర్మ చెక్ పెట్టారు. శనివారం జిలా కలెక్టరేట్ లో నిర్వహించిన విలేకరుల సమావేశం లో ఆయన మాట్లాడుతూ... ఎట్టి పరిస్థితుల్లోను బాపట్ల జిల్లా ఎక్కడికీ వెళ్ళదని, జిల్లా కేంద్రంగా బాపట్లే ఉంటుందని, ఒకవేళ అలా0టి పరిస్థితే వస్తే తను శాసన సభ్యునిగా కొనసాగనని శపధం చేశారు. ఈ విదమైన దుష్ప్రచారమంతా గతం లో పాలించిన స్థానిక వైసిపి నాయకుడే తన అనుచరులు పార్టీ నేతలతో నేతలతో కలిసి ప్రజలలో అపోహలు కల్పిస్తున్నారని, ఎట్టి పరిస్తితుల్లోను ప్రజలు వారి మాటలు నమ్మవద్దని నమ్మవద్దని, కుట్రపూరితంగా ప్రజలను తప్పుత్రోవ పట్టిస్తున్న ఆ వైసిపి నేతలకు ప్రజలే బుద్ధి చెప్పాలని అన్నారు. జిల్లాలు అన్నది పార్లమెంట్ నియోజకవర్గాల వారిగా ఏర్పడినదే నని, నేడు కేంద్రం కు గజిట్ కొరకు కుడా వెళుతుందని, ఐతే గత ప్రభుత్వం రాష్ట్రం వరకే చినది కానీ పార్లమెంట్ గజిట్ కొరకు పంపలేదని, నేడు తెలుగుదేశం ప్రభుత్వం హయాం లో చంద్రబాబు ఆద్వర్యం లో కేంద్రానికి గజిట్ పంపటం కుడా జరుగుతుందని తెలియజేశారు. ఐతే జిల్లాల లో స్వల్ప మార్పులు జరగవచ్చుని, బాపట్ల జిల్లా కానీ, బాపట్ల జిల్లా కేంద్రం కానీ పార్చే ప్రసక్తే లేదని తేల్చి చెపారు. ఈ కార్యక్రమంలో పట్టాన అధ్యక్ష్యులు గొల్లపల శ్రీనివాసరావు, అంద్రేయ తదితర పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ఆంధ్ర రాష్ట్రానికి తొలి ముఖ్యమంత్రి గా టంగుటూరి ప్రకాశం పంతులు



రాయల్ జర్నలిజం (బాపట్ల) ఆగష్టు 23 : నేటి సమాజానికి టంగుటూరి ప్రకాశం పంతులు మార్గదర్శకంగా నిలిచారని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. టంగుటూరి ప్రకాశం పంతులు 153వ జయంతి వేడుకలు స్థానిక కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాల్లో శనివారం జరిగాయి. ఏర్పాటుచేసిన ప్రకాశం పంతులు చిత్రపటానికి జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి, బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ కలిసి పుష్పమాలలతో ఘనంగా నివాళులర్పించారు. స్వాతంత్రం కోసం బ్రిటిష్ వారి తుపాకులకు ఎదురొడ్డి గుండె చూపిన ధైర్యశాలి ప్రకాశం పంతులు సేవలు అనుసరణీయమని కలెక్టర్ అన్నారు. అత్యంత పేదరిక కుటుంబంలో జన్మించిన ప్రకాశం పంతులు బంధువుల ఇంట్లో ఉండి చదువుకున్నారని తెలిపారు. ఆయన తెలివితేటలను గుర్తించిన ఆ ఉపాధ్యాయుడు తనతోపాటు రాజమండ్రి కి తీసుకువెళ్లారన్నారు. ప్రకాశం పంతులకు చదువుకునే అవకాశం కల్పించడంతో ఉన్నతంగా ఎదిగారన్నారు. బ్రిటిష్ కాలంలో మొదట మున్సిపల్ చైర్మన్ గాను పనిచేశారని, తర్వాత న్యాయవాదిగా వృత్తిని కొనసాగించారన్నారు. బ్రిటిష్ కాలంలో న్యాయవాదిగా పనిచేయడం గొప్ప విషయం అన్నారు. అలాంటి వృత్తిని తృణప్రాయంగా వదిలి, ఇంటి నుండి కట్టుబట్టలతో స్వాతంత్ర ఉద్యమంలోకి చేరడం, స్వాతంత్రం సాధించేవరకు ఉద్యమంలో భాగస్వాములయ్యారన్నారు. స్వాతంత్ర్య ఉద్యమం జరిగే సమయంలో సైమన్ కమిషన్ వచ్చినప్పుడు బ్రిటిష్ తూటాలకు ఎదురుగా రొమ్ము విరిచి నిలిచిన గొప్ప ధైర్యశాలిగా ఆంధ్ర కేసరి చరిత్రలో నిలిచిపోయారన్నారు. దేశంలో ఎవరు చేయలేనంత గొప్ప సాహసం చేశారని, స్వాతంత్రం వచ్చిన తర్వాత ఆంధ్ర రాష్ట్రానికి తొలి ముఖ్యమంత్రిగా రెండున్నర సంవత్సరాలు పనిచేశారన్నారు. ప్రజలకు విశేష సేవలు అందించారని తెలిపారు. ఆయన ధైర్యం, సాహసం, నిజాయితీ, స్ఫూర్తి, నేటి తరానికి మార్గదర్శి అని వర్ణించారు. టంగుటూరి ప్రకాశం పంతులు యువతరానికి స్ఫూర్తిగా నిలిచారని బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ తెలిపారు. ఆయన స్ఫూర్తితో స్వాతంత్ర ఫలాలు అట్టడుగునున్న ప్రజలందరికీ అందేలా ప్రభుత్వ ఉద్యోగులు పనిచేయాలన్నారు. ప్రకాశం పంతులు ప్రజలలో చెరగని ముద్ర వేసుకున్నారని గుర్తు చేశారు. చరిత్రలో చిరస్థాయిగా నిలిచిన ప్రకాశం పంతులు జయంతి కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి సంయుక్త కలెక్టర్, డి ఆర్ ఓ జి.గంగాధర్ గౌడ్, బాపట్ల ఆర్డిఓ పి గ్లోరియా, వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో ప్రజలందరూ భాగస్వామ్యం కావాలి: జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి



రాయల్ జర్నలిజం (బాపట్ల) ఆగష్టు 23 : స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో ప్రజలందరూ భాగస్వామ్యం కావాలని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి పిలుపునిచ్చారు. శనివారం స్థానిక కలెక్టరేట్ లో నిర్వహించిన స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమ%శీ%లో జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి, శాసనస భ్యులు వేగేశన నరేంద్ర వర్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం పరిసరాల పరిశుభ్రత కోసం స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని చేపట్టిందని ఆయన అన్నారు. కలెక్టరేట్ ప్రాంగణం 57 ఎకరాల మేర భూమి ఉందని ఈ ప్రాంతాన్ని అంతా కూడా శుభ్రం చేయ దానికి చర్యలు చేపట్టామని ఆయన చెప్పారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర దిశగా అనేక కార్యక్రమాలు చేపడుతున్నాయని అన్నారు. అక్టోబర్ 2 గాంధీ జయంతి సందర్భంగా స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని విస్తృతంగా చేపట్టిన సంస్థలకు అవార్డులు ప్రదానోత్సవం చేయడం జరుగు తుందని ఆయన చెప్పారు. జిల్లాలోని ప్రభుత్వ కార్యాల యాల్లో, పాఠశాలల్లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో, హాస్టల్లో స్వచ్ఛంద స్వర్ణాంధ్ర కార్యక్రమాలు చేపట్టాలని ఆయన చెప్పారు. స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమం లో ఉత్తమ ప్రతిభ చూపిన వారికి రాష్ట్ర ప్రభుత్వం అవార్డులు ప్రధాన%శీ%చేయడం జరుగుతుందని ఆయన చెప్పారు. ఈ సందర్భంగా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ వెంకటమురళి, శాసనసభ్యులు నరేంద్ర వర్మ మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ప్రాంగణం మొత్తం వెయ్యి మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో బాపట్ల శాసన సభ్యులు వేగేసశన నరేంద్ర వర్మ, జిల్లా రెవెన్యూ అధికారి గంగాధర్ గౌడ్, జిల్లా



పంచాయతీ అధికారి ప్రభాకర్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి విజయమ్మ, జిల్లా రవాణాశాఖ అధికారి పరంధామ రెడ్డి, ఎక్సైజ్ శాఖఇ. ఎస్ వెంకటేశ్వరరావు, గృహనిర్మాణ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ వెంకటేశ్వర్రావు, జిల్లా ప్రణాళిక అధికారి షాలోమ్ రాజు, బాపట్ల రెవిన్యూ డివిజనల్ అధికారి బాపట్ల రెవిన్యూ డివిజనల్ అధికారి గ్లోరియా, మున్సిపల్ కమిషనర్ రఘునాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# వర్షకాలంలో నీటి నిల్వలు నివారించడం మరియు అంటువ్యాధులు వ్యాప్తిని అరికట్టడం పై అవగాహన కార్యక్రమం




రామచంద్రపురంఆగస్టు 23 : స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా రామచంద్రపురం మండలం కాపవరం ఎంపీటీసీ రెడ్నం సతీష్ సమక్షంలో "వర్షకాలంలో నీటి నిల్వలు నివారించడం మరియు అంటువ్యాధులు వ్యాప్తిని అరికట్టడంపై గ్రామస్థులకు అవగా హన కలిగించడం కోసం హై స్కూల్ వద్ద అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ప్రతీ ఒక్కరూ మురుగు నీటి కాలువలలో మట్టి, చెత్తను తొలగించాలని, డ్రైనేజీలలో ఎలాంటి వ్యర్థ పదార్థాలు వేయరాదని, ప్రతీ ఒక్కరూ మొక్కలను నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలను ఎంపీటీసీ రెడ్నం సతీష్ గ్రామస్తులను కోరారు.అదే విధంగా విద్యార్థులుకు అంటువ్యాధుల నివారణపై అవగాహన కల్గించారు. స్కూల్ వీధిలో ఎంపీటీసీ రెడ్నం సతీష్,విద్యార్థులుతో కలిసి రోడ్ మీద ఉన్న నిల్వ ఉన్న నీరు వద్ద బ్యాక్టీరియా ఏ విధంగా వ్యాప్తి చెందుతుందో తెలియజేశారు. ప్రత్యేకంగా పంచాయతీ రాజ్ శాఖ సంబంధించిన ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ పంచాయతీలను సక్రమంగా పని చేయడంలో ప్రత్యేక శ్రద్ధా చూపుతున్నారని ఎంపీటీసీ రెడ్నం సతీష్ తెలియజేశారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్వచ్ఛ భారత్, స్వర్ణ ఆంధ్ర, స్వచ్ఛ ఆంధ్ర పేరున అనేక కార్యక్రమాలు చేపడుతుందని తెలియజేశారు.అనంతరం గ్రామస్థులతో కలిసి మురుగు నీటిని పారద్రోలి కాలుష్యాన్ని అంతమొందించాలని నినాదాలు చేస్తూ గ్రామ వీధులలో ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రఘు, స్కూల్ ప్రధానోపాధ్యాయులు ముమ్మిడి సత్యనారాయణ , ఉపాధ్యాయులు సచివాలయం, పంచాయతీ సిబ్బంది,అంగన్వాడి,ఆశాలు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# 1000 మంది నృత్య కళాకారుల చే నృత్య నిరాజనం మరియు స్మారక జీవితకాల పురస్కారం




కాకినాడఆగస్టు 23 : కాకినాడ జిల్లా కాకినాడ స్థానిక సూర్య కళామందిర్ నందు ఘనంగా శాస్త్రీయ నృత్య కళాకారుల సంక్షేమ సమాఖ్య వారి నట సామ్రాట్ అనెం లక్ష్మణరావు , పురస్కార గ్రహీత కూచిపూడి నాట్య కళాప్రజ్యోతి సీతానాగ జ్యోతి, పురస్కార గ్రహీత కూచిపూడి నాట్య కళా రత్న డాక్టర్ ఎస్ కృష్ణకుమార్. పలువురు ప్రముఖులు ముఖ్య అతిథులు గా హాజరై జ్యోతి ప్రజ్వాలన అనంతరం శిక్షణ పొందుతున్న విద్యార్థులు అందరూ 1000 మంది నృత్య కళాకారుల చే నృత్య నిరాజనం మరియు స్మారక జీవితకాల పురస్కారం. ముఖ్య అతిథులు చేతుల మీదుగా అందచేశారు. ఈ కార్యక్రమంలో నృత్య కళాకారులు గురువులు శిష్యులు ప్రేక్షకులు మరియు తల్లితండ్రులు అందరూ పాల్గొన్నారు




# రాష్ట్ర బీజేపీ అధ్యక్షులు పర్యటన విజయవంతం చేయాలి

కాకినాడ రూరల్ ఆగస్టు 23 : కాకినాడ రూరల్ రాష్ట్ర బీజేపీ అధ్యక్షులు పివిఎన్ మాధవ్ కాకినాడ జిల్లా పర్యటనను పురస్కరించుకుని వాకలపూడి లో సమావేశం నిర్వహించారు కార్యక్రమంలో పార్లమెంట్ కన్వీనర్ రంభాల వెంకటేశ్వరరావు బొలిశెట్టి రామకృష్ణ మాట్లాడుతూ ఈనెల 26వ తేదీన రాష్ట్ర అధ్యక్షులు పర్యటనను విజయవంతం చేయాలని జిల్లాతో పాటు కాకినాడ రూరల్ అసెంబ్లీలో బూత్ స్థాయి నుండి శక్తి కేంద్రం ఆ పై స్థాయి కార్యకర్తలు నాయకులు తరలిరావాలని దానికి తగ్గ కార్యాచరణ మండల అధ్యక్షులు కృషి చేయాలని మండలానికి రెండు వందల సంఖ్య తగ్గకుండా అధ్యక్షులు పూర్తి ప్రయత్నం చేయాలని అలాగే సారథ్యం పేరుతో ప్రతి జిల్లా పర్యటన విజయవంతంగా చేస్తున్నారని దానికి తగ్గకుండా మన వంతు ప్రయత్నం ప్రతి ఒక్క కార్యకర్త నాయకుడు పై ఉందని కేంద్రంలో ప్రియతమ ప్రధాని నరేంద్ర మోడీ విజయవంతంగా పరిపాలన సాగిస్తున్నారు అదేవిధంగా రాష్ట్రంలో పివిఎన్ మాధవ్ సారథ్యంలో పార్టీ మరింత బలోపేతం చేసే దానికి మనందరి కృషి చేయవలసిన అవసరం ఉందని వారన్నారుఈ కార్యక్రమంలో బొలిశెట్టి వెంకట రామకృష్ణ అసెంబ్లీ కన్వీనర్ పితాని లీలావతి మండల అధ్యక్షులు నందూరి సత్తిబాబు కరప మండల అధ్యక్షులు ఎర్రం నీడి పద్మావతి రూరల్ టు అధ్యక్షులు బల్ల సుధాకర్ అనపర్తి వెంకటేష్ సలాది అనిల్ కుమార్ మండల ప్రధాన కార్యదర్శులు పాలికి శివ ఖండిల్ వెంకట్ దొంగ వీరబాబు సిహెచ్ గోవిందరాజులు సలాది నాయుడు అజయ్ ఎస్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు



# పారిశుద్ధ్య కార్మికుల సంక్షేమానికి కొత్త స్కీం

పెద్దాపురం ఆగస్టు 23 : మున్సిపల్ కార్మికులు, వారి కుటుంబాలకు సంక్షేమం, భద్రత అందించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం కీలక అడుగు వేసింది. స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం పెద్దాపురంలో పర్యటించిన ముఖ్యమంత్రి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పారిశుద్ధ్య కార్మికుల సంక్షేమం కోసం ప్రమాద, ఆరోగ్య బీమా స్కీంను లాంఛనంగా ప్రారంభించారు. పట్టణాభివృద్ధి శాఖ-ఆక్సిస్ బ్యాంక్ సంయుక్తంగా ఈ స్కీంను అమలు చేసేలా ఒప్పందం కుదిరింది. ఈ మేరకు ఇప్పటికే మున్సిపల్ కార్మికుల శాలరీ ప్యాకేజ్ ఖాతాలు ప్రారంభించారు. ఈ కొత్త ఆర్థిక సదుపాయం ద్వారా మున్సిపల్ కార్మికులకు గణనీయమైన భరోసా లభించనుంది. ప్రస్తుతం రాష్ట్రంలోని 123 అర్బన్ లోకల్ బాడీస్‌లో మొత్తం 55,686 మంది కార్మికులు సేవలందిస్తున్నారు. ఇప్పుడు ఈ స్కీం ద్వారా వీరందరికీ ఈ బీమా సదుపాయం లభించనుంది. వీరిలో 39,170 మంది పబ్లిక్ హెల్త్ విభాగంలో ఉండగా, 16,516 మంది ఇతర విభాగాల్లో పనిచేస్తున్నారు. వీరిలో శాశ్వత, ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్ట్ విధానంలో పని చేస్తున్న వారందరికీ ఈ పథకం వర్తించనుంది.ఇప్పటి వరకు ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు మరణించిన సందర్భాల్లో కుటుంబీకులకు ఎక్స్-గ్రేషియా రూపంలో ప్రభుత్వం సహాయం అందిస్తోంది. ప్రమాద మరణానికి రూ.5 లక్షలు, సహజ మరణానికి రూ. 2 లక్షలు ఇచ్చే విధానం అమలులో ఉంది. ఇప్పుడు ఆక్సిస్ బ్యాంక్‌తో కుదుర్చుకున్న అవగాహన ఒప్పందం ద్వారా ఈ ప్రయోజనాలు మరింత విస్తరించాయి. శాశ్వత ఉద్యోగులకు ఒక రూ. 1 కోటి వరకు ప్రమాద బీమా, పది లక్షల లైఫ్ కవర్ లభించనుంది. ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు ఇరవై లక్షల ప్రమాద బీమా, రెండు లక్షల లైఫ్ కవర్ సదుపాయం ఉంటుంది. అంతేకాకుండా ప్రమాద మరణం జరిగితే పిల్లల చదువు కోసం గరిష్టంగా రూ. 8 లక్షల వరకు విద్యా సహాయం అందించనుంది.దీంతో పాటు తక్కువ ప్రీమియం ద్వారా ఆరోగ్య బీమా అందుబాటులో ఉంది. కుటుంబ సభ్యులతో కలిపి మొత్తంగా రూ. 33 లక్షల వరకు ఆరోగ్య బీమా వర్తిస్తుంది. ఇదే కాకుండా మున్సిపల్ కార్మికుల కుటుంబ సభ్యులు మరో జీరో బ్యాలెన్స్ అకౌంట్ తెరిస్తే వారికి రూ. 15 లక్షల మేర ప్రమాద బీమా కూడా అందుబాటులోకి వస్తుంది. ఈ పథకం తమకు ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని మున్సిపల్ కార్మికులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.


# ప్రజా సమస్యలపై పోరాటాలను ఉధృతం చేయాలి: సిపిఎం




కాకినాడ ఆగస్టు 23 : ప్రజా సమస్యలపై పోరాటాలను ఉధృతం చేయాలని సిపిఎం కాకినాడ జిల్లా కమిటీ పిలుపునిచ్చింది. శనివారం సిపిఎం కాకినాడ జిల్లా పార్టీ సభ్యులకు రాజకీయ శిక్షణ తరగతి కాకినాడ సుందరయ్య భవన్ లో జరిగింది. సిపిఎం జిల్లా కార్యదర్శి కరణం ప్రసాదరావు ఈ క్లాస్ లకు ప్రిన్సిపాల్ గా వ్యవహరించారు.ఈ సందర్భంగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి. రాంభూపాల్ మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం మతం పేరుతో ప్రజల మధ్య చీలికలు తీసుకొచ్చి మతోన్మాదంతో వ్యవహరిస్తో%శీ%దని విమర్శించారు. ప్రభుత్వ రంగాన్ని విచ్చిన్నం చేస్తూ ప్రైవేటీకరణను వేగవంతం చేస్తూ జాతి సంపదను కొద్దిమంది బడా కంపెనీలకు దారాదత్తం చేస్తోందని విమర్శించారు. అంబానీ, అదాని తదితర కార్పొరేట్ శక్తులకు లక్షల కోట్లు రాయితీ ఇస్తూ ప్రజలపై భారాలను మోపుతున్నారని విమర్శించారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ను ముక్కముక్కలుగా చేస్తూ కేంద్ర ప్రభుత్వం అమ్మేస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం, ప్రధాన ప్రతిపక్ష పార్టీ సాధ్యం చూస్తూ సహక రిస్తున్నాయని విమర్శించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా ఉద్యమాలు చేయాలని, ప్రతి పార్టీ సభ్యుడు ప్రజల తోడ్పాటుతో ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు మంతెన సీతారాం మాట్లాడుతూ విద్యుత్ భారాలకు వ్యతిరేకంగా ఈనెల 28న ప్రతిజ్ఞా దినంగా జరపాలని తెలిపారు. విద్యుత్ యూనిట్ లు పెరగకపోయినా బిల్లులు ఎందుకు ఎక్కువగా వస్తున్నాయో డిస్కమ్ లు ప్రజలకు వివరణ ఇవ్వాలని అయన డిమాండ్ చేసారు. ఖరీఫ్ సీజన్లో యూరియా కొరత ఎక్కువగా ఉండటంతో ప్రభుత్వం వెంటనే తగు చర్యలు తీసుకుని రైతులకు ఎరువుల సరఫరా చేయాలని కోరారు. పంటల భీమా సరిగ్గా అమలు చేయడం లేదని అయన విమర్శించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు దువ్వ శేషబాబ్జి, జి. బేబీరాణి, కె ఎస్ శ్రీనివాస్, ఎం. రాజశేఖర్, పలివెల వీరబాబు, సిహెచ్. రాజకుమార్, సిహెచ్. రమణి, నీలపాల సూరిబాబు, టి. ఈశ్వరరావు, వివిధ మండలాల నాయకులు పాల్గొన్నారు. తొలుత కేరళ మాజీ ముఖ్యమంత్రి, సిపిఎం నాయకుడు వి. అచ్యుతానందన్, సిపిఐ మాజీ అఖిల భారత ప్రధాన కార్యదర్శి సురవరం సుధాకరరెడ్డి, పచ్చిమ బెంగాల్ మాజీ మంత్రి దీపక్ బాకువా మృతి పట్ల సమావేశం సంతాపం వ్యక్తం చేసి జోహార్లు అర్పించింది.

# మాజీ మంత్రి కన్నబాబుని పరామర్శించిన మాజీ మంత్రులు

## కురసాల సత్యనారాయణకు నివాళి అర్పించిన మాజీ మంత్రులు అంబటి, పినిపే, పోతిన



కాకినాడ రూరల్ ఆగస్టు 23 : మాజీ మంత్రి కురసాల కన్నబాబు తండ్రి ఆ కుటుంబాన్ని మాజీ మంత్రులు అంబటి రాంబాబు, పిలిపే విశ్వ రూప్, వైసీపీ నాయకులు పోతిన మహేష్ లు కన్నబాబు, అయన సోదరుడు కళ్యాణ్ కృష్ణలను పరామర్శించి కురసాల సత్యనారాయణ చిత్రపటానికి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అందరి తోను ఆప్యాయంగా పలుకరించే మంచి వ్యక్తి బాబాయ్ మన మధ్య లేకపోవడం బాధాకరమని కుటుంబానికి ప్రగాఢ సంతాపం వ్యక్తపరుస్తున్నామన్నారు.

# మహిళలు అన్ని రంగాల్లోనూ ముందుండాలి: క్షత్రియ మహిళలు

కాకినాడ ఆగస్టు 23 : నేడు మహిళలు అన్ని రంగాల్లోను రాణించవచ్చునని చైతన్య విద్యాసంస్థల వైస్ చైర్మన్ కలిదిండి బదరీలక్ష్మీ అన్నారు. స్థానిక గాంధీనగర్ క్షత్రియ పరిషత్ కమ్యూనిటీ హాల్లో శనివారం క్షత్రియ పరిషత్ మహిళా విభాగం 6వ వార్షికోత్సవ విజయోత్సవ వేడుకలు వైభవంగా నిర్వహించారు. మహిళా ఆరోగ్యంగా ఉండే ఆ కుటుంబం , సమాజం కూడా ఎంతో ఆరోగ్యంగా ఉంటుందన్నారు. మహిళలు ఇంటి పనులే కాకుండా వివిధ రంగాల్లోను ప్రస్తుతం రాణిస్తున్నారన్నారు. వీఎస్‌లక్ష్మీ కళాశాల మేనేజింగ్ డైరక్టర్ సంధ్య మాట్లాడుతూ క్షత్రియ మహిళా విభాగం ఏర్పాటు చేసిన అనంతరం తొలి అధ్యక్షురాలుగా తాను పనిచేసి ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించినట్లు చెప్పారు. క్షత్రియ మహిళలు వివిధ రంగాల్లో రాణిస్తున్నారని మనకు అవసరమైనప్పుడు ఆయా రంగాలకు చెందిన వారికి అవకాశం ఇవ్వాలని కోరారు. క్షత్రియ మహిళా విభాగం అధ్యక్షురాలు పెన్మత్స పార్వతి మాట్లాడుతూ తమ సభ్యులు అందిస్తున్న%ూ%సహాయ సహకారాలు, సీనియర్ సభ్యులు సలహాలు, సూచనలతో పరిషత్‌ను అని విధాలా ముందుకు తీసుకెళుతున్నట్లు చెప్పారు. నిరుపేదలైన క్షత్రియ కులానికి చెందిన విద్యార్థులకు ప్రతీ ఏటా క్రమం తప్పకుండా స్కాలర్ షిప్‌లుతో అనేక సంక్షేమ కార్యక్రమాలు దీని ద్వారా నిర్వహించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. క్షత్రిమ మహిళా విభాగం కార్యదర్శి ఇందుకూరి దేవి వర్మ మాట్లాడుతూ మహిళా విభాగాన్ని మరెంత విస్తరించనున్నట్లు చెప్పారు. నూతన సభ్యులు ఆహ్వానించి మరెన్ని సేవా కార్యక్రమాలు చేయనున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా కిమ్స్ ఆసుపత్రి ఆధ్వర్యంలో మహిళలకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించిన అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. క్షత్రియ మహిళల వ్యాపార ఉత్పత్తులను ప్రదర్శించారు. వినాయక చవితి సందర్భంగా సభ్యులకు మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో దాట్ల పార్వతి, వాత్సవాయి లక్ష్మీదేవి, శేషుకుమారి పాల్గొన్నారు.

# మట్టి విగ్రహాలే సురక్షితం




కాకినాడ ఆగస్టు 23 : ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ తో తయారైన వినాయక ప్రతిమలకు పూసిన రంగులు నీటిని కలుషితం చేస్తాయి కాబట్టి పర్యావరణ పరిరక్షణకు మట్టి వినాయక ప్రతిమలే సురక్షిత మని ఆర్ట్ ఆఫ్ లివింగ్ ప్రతినిధి జీ కృష్ణమోహన్ పేర్కొన్నారు. స్థానిక బోట్ క్లబ్ ఉద్యానవనంలో వాకర్స్ సంఘం ఆధ్వర్యంలో పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ సౌజన్యంతో మట్టి వినాయక ప్రతి మలు పంపిణీ జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూమి లో లభించే మట్టితోనే ఆయన ప్రతిమను తయారుచేసి పూజించాలని పండితులు కూడా పేర్కొ న్నారని కృష్ణమోహన్ తెలిపారు . అడబాల రత్న ప్రసాద్, కే .శ్రీ రామ రాజు, కృష్ణంరాజు,ప్రసాద్ నాయుడు, చింతపల్లి సుబ్బారావు, సూర్యనారాయణ పాల్గొన్నారు.


# ఫిజియోథెరపీ మరియు పునరావాసం యొక్క ప్రాముఖ్యతపై అవగాహనా ప్రచారం

కాకినాడ ఆగస్టు 23 : ఫిజియో హబ్ ఫిజియోథెరపీ సెంటర్‌లో వైద్య నిపుణుల కోసం "డాక్టర్ యశ్వంత్ కె అదిరెడ్డి "(ఎంపిటి పీడియాట్రిక్స్) ఫిజియోథెరపీ మరియు పునరావాసం యొక్క ప్రాముఖ్యతపై అవగాహన ప్రచారం నిర్వహించారు మరియు దీర్ఘకాలిక నొప్పితో బాధపడు తున్న వ్యక్తులకు ఫిజియోథెరపీ ఎలా సహాయపడుతుందో డాక్టర్ యశ్వంత్ వివరించారు మరియు వెస్టిబ్యులర్ పునరావాసం గురించి బాగా చెప్పారు, చివరిసారిగా కనీస బ్యాలెన్స్ వ్యాయామాలతో ఫిజియోథెరపీలో చికిత్స కూడా ఉందని ,డాక్టర్ యశ్వంత్ వెస్టిబ్యులర్ పరికరంలో సర్టిఫికేషన్ పొందారని మరియు చికిత్స కోసం వెస్టిబ్యులర్ గురించి ఒక పరికరాన్ని కనుగొన్నారని మరియు చివరకు ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు డాక్టర్ యశ్వంత్ కె అదిరెడ్డి కి హృదయపూర్వకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఫిజియోథెరపీ మరియు సమాజం పట్ల అంకితభావం గురించి తన క్లాస్ మరియు అవగాహన కోసం డాక్టర్ యశ్వంత్ కె అదిరెడ్డి కి హృదయపూర్వకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు కొమ్మన తాత రావు ,పి.సత్యనారాయణ , ఎస్.వి రామారావు , డి. దుర్గా సతీష్ , పి. కుమార్, కె. మురళీ కృష్ణ, ఎస్. ధర్మారావు, పి. శివ కుమార్, పి. వీరబాబు.



# తిరుమల శ్రీవారి భక్తులకు గుడ్‌న్యూస్.. దర్శనం టికెట్లు, గదులు బుక్ చేసోక్కండి

అమరావతి : తిరుమల శ్రీవారి దర్శనం కోసం ఎదురుచూస్తున్న భక్తులకు టీటీడీ శుభవార్త! నవంబర్ నెల కోటా టికెట్ల విడుదల తేదీలను ప్రకటించింది. అంగప్రదక్షిణం, శ్రీవాణి ట్రస్ట్ టికెట్లు, ప్రత్యేక దర్శనం టోకెన్ల విడుదల తేదీలు మారాయి. రూ.300 ప్రత్యేక ప్రవేశ దర్శనం టికెట్ల విడుదల తేదీలో మార్పు చోటుచేసుకుంది. గదుల కోటా విడుదల ఎప్పుడో తెలుసుకోండి. మరిన్ని వివరాల కోసం టీటీడీ వెబ్‌సైట్‌ను సందర్శించండి.తిరుమల శ్రీవారిని నిత్యం వేలాదిమంది భక్తులు దర్శనం చేసుకుంటారు. ఈ క్రమంలో టీటీడీ భక్తుల కోసం ప్రతి నెలా ఆర్జిత సేవలు, దర్శన టికెట్లు, వసతి గదుల్ని ఆన్‌లైన్‌లో విడుదల చేస్తోంది. నవంబర్ నెలకు సంబంధించి టీటీడీ ఆన్‌లైన్ కోటాను విడుదల చేస్తున్న సంగతి తెలిసిందే. అయితే ఈసారి రూ.300 ప్రత్యేక ప్రవేశ దర్శన టికెట్ల ఆన్‌లైన్ కోటాలో చిన్న మార్పు ఉంది. టీటీడీ ఇవాళ ఉదయం 10 గంటలకు అంగప్రదక్షిణం టోకెన్ల కోటాను ఆన్‌లైన్‌లో విడుదల చేస్తోంది. అలాగే ఇవాళ ఉదయం 11 గంటలకు శ్రీవాణి ట్రస్టు టికెట్ల ఆన్‌లైన్ కోటాను విడుదల చేయనుంది.. అంతేకాదు మధ్యాహ్నం3 గంటలకు.. 'వయోవృద్ధులు, దివ్యాంగులు, దీర్ఘకాలిక వ్యాధులున్నవారు తిరుమల శ్రీవారిని దర్శించుకునేందుకు వీలుగా ఉచిత ప్రత్యేక దర్శనం టోకెన్ల కోటాను' టీటీడీ ఆన్‌లైన్‌లో విడుదల చేస్తోంది.అయితే రూ.300 ప్రత్యేక ప్రవేశ దర్శన టికెట్లు ఈ నెల 24న విడుదల చేయరు.. ఆ రోజు ఆదివారం కావడంతో ఈ నెల 25న (సోమవారం) ఉదయం 10 గంటలకు రూ.300 ప్రత్యేక ప్రవేశ దర్శన టికెట్ల కోటాను విడుదల చేస్తుంది టీటీడీ. అంతేకాదు ఆగస్టు 25న మధ్యాహ్నం 3 గంటలకు తిరుమల, తిరుపతిలలో గదుల కోటాను టీటీడీ విడుదలచేయనుంది. ఈ మేరకు తిరుమల శ్రీవారి భక్తులు టీటీడీ అధికారికి వెబ్‌సైట్ https://ttdev-asthanams.ap.gov.in ద్వారా మాత్రమే తిరుమల శ్రీవారి ఆర్జితసేవలు, దర్శనానికి సంబంధించిన టికెట్లు బుక్ చేసుకోవాలని టీటీడీ సూచించింది.



**పవిత్రోత్సవాలు :** తిరుపతి శ్రీ గోవిందరాజస్వామివారి ఆలయంలో సెప్టెంబరు 3 నుండి 5వ తేదీ వరకుజరుగనున్న పవిత్రోత్సవాలకు సెప్టెంబరు 2వ తేదీ సాయంత్రం శాస్త్రోక్తంగా అంకురార్పణ నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా ఉదయం ఆచార్య రుత్విక్‌వరణంలో భాగంగా ఋత్వికులకు విధులు కేటాయించి వస్త్రసమర్పణ చేస్తారు. సాయంత్రం ఆలయ విమాన ప్రాకారం చుట్టూ సేనాధిపతివారిని ఊరేగింపు నిర్వహించి, ఆ తరువాత యాగశాలలో అంకురార్పణ కార్యక్రమాలు చేపట్టనున్నారు. పవిత్రోత్సవాల్లో భాగంగా సెప్టెంబరు 3న ఉదయం పవిత్రప్రతిష్ట, సాయంత్రం యాగశాలలో వైదిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. సెప్టెంబరు 4న మూలవర్లకు, ఉత్సవర్లకు, విమాన ప్రాకారానికి, ధ్వజస్తంభానికి, మాడ వీధుల్లోని శ్రీమఠం ఆంజనేయస్వామి వారికి పవిత్రాలు సమర్పిస్తారు. సెప్టెంబరు 5న పూర్ణాహుతితో పవిత్రోత్సవాలు ముగుస్తాయి. ఈ మూడు రోజుల పాటు ఉదయం శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ గోవిందరాజస్వామివారి ఉత్సవర్లకు స్నపనతిరుమంజనం నిర్వహిస్తారు.ఇందులో భాగంగా ఆలయంలోని మండపంలో శ్రీ మహాలక్ష్మీ అమ్మవారు, శ్రీ సరస్వతి అమ్మవారు, శ్రీ కామాక్షి అమ్మవార్లను కొలువుదీర్చి కుంకుమార్చన నిర్వహించారు. ముందుగా కలశస్థాపన, గణపతి పూజ, పుణ్యాహవచనం, కలశారాధన చేశారు. ఈ సందర్భంగా కుంకుమతో అమ్మవారికి అర్చన చేశారు.

## యూరియా సమస్యకు చెక్ పెట్టేందుకు సర్కార్ కీలక చర్యలు



హైదరాబాద్: తెలంగాణలో యూరియా కొరత రైతులు, రాజకీయ నాయకుల మధ్య చిచ్చు పెడుతోంది. యూరియా కోసం రైతులు క్యూలలో పడిగాపులు కాస్తున్నారు. ఈ అంశంలో విపక్షాలు ప్రభుత్వ అసమర్థతను ఎత్తి చూపుతున్నాయి. ఈ సమస్యపై కాంగ్రెస్ కేంద్రంపై విమర్శలు చేస్తుండగా.. బీజేపీ నేతల కాంగ్రెస్ మీద ఆరోపణలు చేస్తున్నారు. ఈ సమస్యను పరిష్కరించడానికి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రంగంలోకి దిగారు. కీలక చర్యలకు ఉపక్రమించారు. దీనికి సంబంధించిన పూర్తి వివరాలు మీ కోసం..%ప్రస్తుతం తెలంగాణలో రైతంగాన్నే కాక రాజకీయాల్లో కూడా యూరియా సమస్య ప్రకంపనలు సృష్టిస్తోంది. యూరియా కోసం రైతులు.. క్యూ లైన్లలో నిలబడి పడిగాపులు కాస్తున్నారు. దీనిపై విపక్షాలు పెద్ద ఎత్తున విమర్శలు చేస్తున్నాయి. ప్రభుత్వం అసమర్థతకు నిదర్శనం అని మండిపడుతున్నాయి. అయితే తమ విన్నపాన్ని కేంద్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదని కాంగ్రెస్ నేతలు ఆరోపిస్తున్నారు. కేంద్రం ప్రభుత్వం సరిపడా యూరియా సరఫరా చేసిందని.. రాష్ట్ర ప్రభుత్వమే దాన్ని బ్లాక్‌లో అమ్ముకుంటుందని బీజేపీ నేతలు ఆరోపిస్తున్నారు. అన్నదాతలు కూడా యూరియా కొరత మీద ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.యూరియా సమస్య తీవ్రమవుతున్న నేపథ్యంలో తెలంగాణ ప్రభత్వం దీని పరష్కారం కోసం రంగంలోకి దిగింది. ఈ క్రమంలో రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కీలక చర్యలకు పూనుకున్నారు. యూరియాను సరఫరా చేయడంలో ఆలస్యానికి తావు లేకుండా.. దాన్ని వెంట వెంటనే కేంద్రాలకు తరలించేలా అధికారులకు ఆదేశాలు జారీ చేస్తూ వారిని అప్రమత్తం చేస్తున్నారు. దీంతో పాటు కొన్ని జిల్లాల్లో లారీ అసోసియేషన్స్ మధ్య పోటీ ఏర్పడి.. యూరియా రవాణా నిలిచిపోయింది. దీంతో మంత్రి తుమ్మల నాగేశ్వర రావు ట్రాన్స్‌పోర్ట్ సమస్యను స్వయంగా మాట్లాడి పరిష్కరిస్తున్నారు.అలానే రాష్ట్రంలోని రామగుండం యూరియా ఫ్యాక్టరీ యాజమాన్యంతో కూడా మంత్రి తుమ్మల నిరంతర సంప్రదింపులు జరుపుతున్నారు. నేడు అనగా శనివారం నాడు మంత్రి తుమ్మల రామగుండం ఫ్యాక్టరీ ఎండీని కలవనున్నారు. కాగా, సాంకేతిక సమస్య కారణంగా రామగుండం ఫ్యాక్టరీలో యూరియా ఉత్పత్తి నిలిచిపోయిన సంగతి తెలిసిందే. ఇక్కడ యూరియా ఉత్పత్తి ప్రారంభం అయితే.. రాష్ట్రంలో యూరియా సమస్య కొంతైనా తీరే అవకాశం ఉందని సర్కార్ భావిస్తోంది. ఆ దిశగా చర్యలు తీసుకునేందుకు రెడీ అవుతోంది.తెలంగాణ అన్నదాతలు ఎదుర్కొంటున్న యూరియా సమస్య పరిష్కారం కోసం కాంగ్రెస్ ఎంపీలు పార్లమెంటు వేదికగా గళమెత్తారు. యూరియా సమస్యను పరిష్కరించాలంటూ.. రాష్ట్ర కాంగ్రెస్ ఎంపీలు పార్లమెంట్ ఆవరణలో ఆందోళనకు దిగారు. ప్రియాంక గాంధీ కూడా ఈ నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు. అలానే బీఆర్ఎస్ ఎంపీలు కూడా యూరియా సమస్యను పరిష్కరించాలంటూ కేంద్రాన్ని కోరారు. ఈ క్రమంలో రాజ్యసభ సభ్యులు కేఆర్ సురేశ్‌రెడ్డి, వద్దిరాజు రవిచంద్ర గురువారం ఢిల్లీలో కేంద్ర ఎరువులు రసాయనాల మంత్రి జేపీనడ్డాను కలిసి.. తెలంగాణలో తీవ్రమవుతున్న యూరియా సమస్యను పరిష్కరించాలని విజ్ఞప్తిచేశారు.

## హైదరాబాద్ వాసులకు అలర్ట్.. ఆగస్టు 27 వరకు ఆ మార్గాలు బంద్

హైదరాబాద్: హైదరాబాద్‌లో వినాయక చవితి సందడి మొదలైనంది. ఆగస్టు 27 వినాయక చవితి నేపథ్యంలో విగ్రహాల కొనుగోలు, తరలింపు కోసం ఎక్కడెక్కడి నుంచో తరలి వస్తుంటారు. ఈక్రమంలో వినాయక విగ్రహాలకు ఫేమస్ అయిన ధూల్‌పేట ప్రాంతంలో రద్దీ విపరీతంగా ఉంటుంది. ఈ నేపథ్యంలో ట్రాఫిక్ అధికారులు ధూల్‌పేట ప్రాంతంలో ఆంక్షలు విధించారు. నేటి నుండి ఆగస్టు 27 వరకు ఆంక్షలు అమల్లో ఉంటాయని తెలిపారు. వాహనదారులు దీన్ని గమనించి అందుకు తగ్గట్టుగా ఏర్పాట్లు చేసుకోవాలని చెబుతున్నారు. ఆ వివరాలు..హైదరాబాద్ మహానగరంలో నిత్యం ఏదో ఒక కార్యక్రమం జరుగుతూనే ఉంటుంది. అలానే భాగ్యనగరంలో నిత్యం ఏదో ఒక ప్రాంతంలో రోడ్డు తవ్వకాలు, నిర్మాణాలు వంటివి జరుగుతూనే ఉంటాయి. అప్పుడప్పుడు కొన్ని ప్రత్యేక దినాల్లో పలు మార్గాల్లో ట్రాఫిక్ ఆంక్షలు విధిస్తారు. ఈ క్రమంలో తాజాగా హైదరాబాద్ వాసులకు అధికారులు కీలక అలర్ట్ జారీ చేశారు. నగరంలో నేటి నుంచి ఆగస్టు 27 వరకు.. నాలుగు రోజుల పాటు పలు మార్గాల్లో ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. ఆగస్టు 23, అనగా శనివారం నుంచే ఈ ఆంక్షలు అమల్లోకి వస్తాయని అధికారులు తెలిపారు. మరి ఎందుకు ఈ ఆంక్షలు విధించారు.. ఏఏ మార్గాల్లో ఇవి అమల్లో ఉంటాయి.. అనే వివరాలు మీకోసం..నగరంలోనే కాక రాష్ట్రవ్యాప్తంగా వినాయక చవితి పండుగ సంబరం మొదలైంది. వినాయక విగ్రహాల కోసం నగరానికి వచ్చే వారి సంఖ్య భారీగా ఉంటుంది. ఇప్పటికే పలువురు నగరానికి వచ్చి విగ్రహాలను తీసుకెళు_న్నారు. ఇక పండగ నాడు, ముందు రోజు నగరానికి వచ్చే వారి సంఖ్య భారీగా ఉంటుంది. మరీ ముఖ్యంగా వినాయక విగ్రహాలకు ఫేమస్ అయిన ధూల్‌పేటలో గణేశ్ విగ్రహాల విక్రయం, కొనుగోలు, తరలింపు జోరుగా సాగుతుంటుంది. భారీ రద్దీ కారణంగా ఈ ప్రాంతంలో ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. నేటి నుంచి అనగా శనివారం ఉదయం 7 గంటల నుంచి ఆగస్టు 27 బుధవారం రాత్రి 10 గంటల వరకు ఈ నిబంధనలు అమల్లో ఉంటాయని ట్రాఫిక్ జాయింట్ కమిషనర్ జోయెల్ డేవిస్ వెల్లడించారు.ట్రాఫిక్ ఆంక్షల నేపథ్యంలో బోయిగూడ నుంచి గాంధీ విగ్రహం వరకు ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. ఈ మార్గంలో ఆగస్టు 23 నుంచి 27 వరకు సాధారణ వాహనాలకు అనుమతి ఉండదు. వినాయక విగ్రహాలను తీసుకెళ్లే వెహికల్స్.. గాంధీ విగ్రహం, పురానాపూల్ మీదుగా బోయిగూడ కమాన్ క్రాస్ రోడ్స్ నుంచి వెళ్లాలి. దీంతో ఈ రెండు ప్రాంతాల నుంచి మంగళహాట్ వైపు వెళ్లే సాధారణ వాహనాలను.. తక్కర్వాడి టీ జంక్షన్ నుంచి ఘోడే-కే-ఖబర్ వైపు మళ్లిస్తారు.

## ఏపీ ఉచిత బస్సు పథకం.. అప్పుడే మొదలైందా, అయ్యో పాపం.. ప్రారంభమైన వారానికే ఇదేందయ్యా

అమరావతి : ఆంధ్రప్రదేశ్‌లో మహిళల కోసం స్త్రీ శక్తి పథకం కింద ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం విజయవంతంగా కొనసాగుతోంది. మొదటి వారంలోనే కోటి మందికి పైగా మహిళలు ఉచితంగా ప్రయాణించారు. ఈ పథకం వల్ల ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణికుల సంఖ్యలో మార్పు వచ్చింది. మహిళా ప్రయాణికులు పెరిగి, పురుష ప్రయాణికులు తగ్గారు. ఈ మార్పు ఆర్టీసీ అధికారుల అంచనాలకు తగ్గట్టుగానే ఉంది. ఈ పథకం మహిళలకు ఎంతో ఉపయోగకరంగా ఉంది.ఆంధ్రప్రదేశ్‌లో మహిళల కోసం స్త్రీ శక్తి పథకం కింద తీసుకొచ్చిన బస్సులో ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం విజయవంతంగా కొనసాగుతోంది. ఈ పథకం ప్రారంభమైన మొదటి వారంలోనే 1.04 కోట్ల మంది మహిళలు ఉచితంగా ప్రయాణించారు. స్త్రీ శక్తి పథకం అమలవుతున్న పల్లెవెలుగు, అల్ట్రా పల్లెవెలుగు, ఎక్స్‌ప్రెస్, సిటీ ఆర్డినరీ, మెట్రో ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో మొత్తం 2.21 కోట్ల మంది ప్రయాణించారు. అయితే వీరిలో మహిళలు 1.04 కోట్లు ఉన్నారు.. అయితే ఈ బస్సుల్లో టికెట్లు తీసుకుని ప్రయాణించిన పురుషుల సంఖ్య 1.17 కోట్ల మంది ఉన్నారు.. గతంతో పోలిస్తే మగవారి సంఖ్య తగ్గింది అంటున్నారు. ఈ వారంలో స్త్రీ శక్తి పథకం ద్వారాస్త్రీశక్తి పథకం మొదలయ్యాక ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణికుల సంఖ్యలో మార్పు వచ్చింది. గతంలో పురుషులు ఎక్కువగా ఉండేవారు.. కానీ ఇప్పుడు పరిస్థితి మారింది. మహిళా ప్రయాణికులు పెరిగారు.. పురుష ప్రయాణికులు తగ్గారు. గతంలో 60 శాతం పురుషులు, 40 శాతం మహిళలు ఉండేవారు. ఇప్పుడు మహిళలు 60 శాతానికి పెరిగారని ఆర్టీసీ అధికారులు చెబుతున్నారు. స్త్రీశక్తి పథకం రాకతో ఐదు రకాల బస్సుల్లో ఈ మార్పు కనిపిస్తోంది. ఆర్టీసీ అధికారులు పురుషుల సంఖ్య 33 శాతానికి తగ్గుతుందని.. మహిళల సంఖ్య 67 శాతానికి పెరుగుతుందని ముందుగానే ఒక అంచనా వేశారు. ఆర్టీసీ అధికారుల అంచనాలు నిజం అయ్యాయి.. స్త్రీ శక్తి పథకం అమల్లోకి వచ్చాక మహిళా ప్రయాణికులు 60 శాతానికి పెరిగారు. మొత్తానికి ఉచిత బస్సు పథకంతో మగవాళ్లకు కష్టాలు మొదలయ్యాయా అనే చర్చ జరుగుతోంది. రాష్ట్రంలో మహిళల కోసం 'స్త్రీ శక్తి' పథకం మంచి స్పందన పొందుతోంది. ఈ పథకాన్ని చాలా మంది మహిళలు ఉపయోగిస్తున్నారు. పల్లె వెలుగు బస్సులకు ఏసీ బస్సులు పెడతామని ఆర్టీసీ ఎండీ ద్వారకా తిరుమలరావు చెప్పారు. అంతేకాదు, కొత్తగా 1,150 ఎలక్ట్రికల్ బస్సులు కొంటామని ఆయన అన్నారు. కొత్త ఎలక్ట్రికల్ బస్సులను డిపోలలో బాగా చూసుకోవడానికి కావలసిన ఏర్పాట్లు చేస్తున్నామని తిరుమలరావు తెలిపారు.తూర్పు గోదావరి జిల్లా నుంచి భద్రాచలానికి వెళ్లే



మరిన్ని ఆర్టీసీ బస్సులకు స్త్రీ శక్తి పథకం వర్తిస్తుంది. మొత్తం తొమ్మిది బస్సులకు ఈ పథకం వర్తిస్తుందని ఆర్టీసీ నిర్ణయం తీసుకుంది. దీనివల్ల మహిళా ప్రయాణికులకు ప్రయోజనం కలుగుతుంది. రాజమహేంద్రవరం, గోకవరం డిపోల నుంచి మారేడుమిల్లి మీదుగా భద్రాచలం వెళ్లే ఏడు బస్సులను ఎటపాక వరకు పొడిగించారు. రాజమహేంద్రవరం డిపో నుంచి కుక్కునూరు మీదుగా భద్రాచలం వెళ్లే మరో తొమ్మిది ఎక్స్‌ప్రెస్ బస్సులకు ఈ పథకం అమలు చేస్తారు. ఈ నిర్ణయంతో భద్రాచలంతోపాటు ముంపు మండలాలకు ఆర్టీసీ బస్సుల్లో వెళ్లే మహిళలకు మేలు జరుగుతుంది.

## ఏపీలో ఆ ఉద్యోగులకు రూ.10 లక్షలు బీమా ఉచితంగానే.. వారికి మాత్రం రూ.3లక్షలు




అమరావతి : ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ శాఖ ఉపాధి హామీ సిబ్బందికి శుభవార్త చెప్పింది! ఎస్బీఐతో ఒప్పందం కుదుర్చుకుని, సిబ్బందికి వేతనాల ఆధారంగా రూ.3 లక్షల నుండి రూ.10 లక్షల వరకు ప్రమాద బీమా సౌకర్యం కల్పించింది. అంతేకాదు, ఉపాధి పనుల్లో పాల్గొనే కార్మికులకు కూడా బీమా పథకాలను అందుబాటులోకి తెచ్చింది. ఈ పథకాల ద్వారా కార్మికుల కుటుంబాలకు ఆర్థిక భరోసా లభించనుంది. పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి.ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ఒక ముఖ్యమైన నిర్ణయం తీసుకుంది. ఉపాధి హామీ పథకం సిబ్బందికి %హాదీ×% కార్పొరేట్ వేతన ప్యాకేజీ కింద ప్రమాద బీమా సౌకర్యం కల్పించింది. వేతనం ఆధారంగా రూ.3 లక్షల నుంచి రూ.10 లక్షల వరకు బీమా వర్తిస్తుంది. ఈ మేరకు %హాదీ×%తో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ఒప్పందం కుదుర్చుకుంది. రాష్ట్రంలోని 8,500 మంది సిబ్బందికి ఈ ప్రయోజనం చేకూరనుంది. ఉపాధి హామీ పథకం సిబ్బందికి ఆర్థిక భరోసా కల్పించేందుకు ఈ నిర్ణయం తీసుకున్నారు. సిబ్బందికి ప్రమాదవశాత్తు ఏదైనా జరిగితే వారి కుటుంబానికి ఆర్థికంగా సహాయం అందుతుంది.ఉపాధి హామీ పథకం సిబ్బందికి వేతనాల ప్రకారం బీమా మొత్తం ఉంటుంది. రూ.10 వేల నుంచి రూ.25 వేల లోపు వేతనం ఉన్నవారికి రూ.3 లక్షల బీమా ఉంటుంది. రూ.25 వేల నుంచి రూ.50 వేల వేతనం ఉన్నవారికి రూ.10 లక్షల బీమా ఉంటుంది. ఇప్పటికే 6,500 మంది సిబ్బంది బ్యాంకు ఖాతాలను కొత్త ప్యాకేజీ కిందకు మార్చేందుకు చర్యలు తీసుకుంటున్నారు. ఈ పథకం సిబ్బందికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని భావిస్తున్నారు.ఉపాధి పనులు చేసే కార్మికులకు కూడా ప్రభుత్వం ప్రమాద బీమా సౌకర్యం కల్పిస్తుంది. పని చేస్తున్నప్పుడు ప్రమాదవశాత్తు గాయాలైనా లేదా మరణించినా వారి కుటుంబాలకు ఆర్థికంగా సహాయం చేయడానికి బీమాను కల్పిస్తున్నారు. ఆయా కుటుంబాలకు భరోసా కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రధాన మంత్రి సురక్ష యోజన, జీవనజ్యోతి బీమా యోజన పరిధిలోకి తీసుకొచ్చారు. ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన పథకం కింద 18 నుంచి 70 ఏళ్ల వయస్సు ఉన్నవారు దీనికి అర్హులు. ఏడాదికి రూ.20 ప్రీమియం చెల్లిస్తే, ప్రమాదవశాత్తు మరణిస్తే రూ.2 లక్షలు, గాయపడితే రూ.లక్ష పరిహారం లభిస్తుంది.ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా పథకం కింద 18 నుంచి 50 ఏళ్ల వయస్సు ఉన్నవారు అర్హులు. ఏడాదికి రూ.436 చెల్లిస్తే, పాలసీ సమయంలో ఎటువంటి కారణంతో మరణించినా కుటుంబానికి రూ.2 లక్షల పరిహారం లభిస్తుంది. కార్మికులకు బీమా పథకం ఉంటే.. వారి వివరాలు నమోదు చేస్తారు. అందరికీ బీమా కల్పించేలా చర్యలు తీసుకుంటున్నారు.

## ఏపీలో కొత్త మున్సిపాలిటీ ఏర్పాటు.. ఆ ప్రాంతవాసుల కల నెరవేరింది, ఉత్తర్వులు జారీ

అమరావతి :ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉయ్యూరును నగర పంచాయతీ నుండి గ్రేడ్ 02 మున్సిపాలిటీగా అప్‌గ్రేడ్ చేసింది. చాలా కాలంగా ఎదురుచూస్తున్న ఉయ్యూరు ప్రజల కల నెరవేరింది. పట్టణంలోని పెరుగుతున్న ఆదాయం, జనాభా వృద్ధిని పరిగణలోకి తీసుకుని ఈ నిర్ణయం తీసుకున్నారు. మున్సిపాలిటీగా మారడం వల్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి నిధులు వస్తాయి. దీని ద్వారా పట్టణం మరింత అభివృద్ధి చెందుతుందని ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఆంధ్రప్రదేశ్‌లో మరో కొత్త మున్సిపాలిటీ ఏర్పాటైంది.. ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. విజయవాడకు సమీపంలో నగర పంచాయతీగా ఉన్న ఉయ్యూరును గ్రేడ్ 02 మున్సిపాలిటీగా మారుస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఉయ్యూరును అప్‌గ్రేడ్ చేయాలనే ప్రతిపాదన ఎప్పటినుంచో ఉంది. కూటమి ప్రభుత్వం వచ్చాక కౌన్సిల్ దీనిపై ఒక నిర్ణయం తీసుకుంది. ఆ ప్రతిపాదనను ప్రభుత్వానికి పంపింది. 2020-21 నుంచి 2024-25 వరకు నగర పంచాయతీ ఆదాయ వివరాలను నివేదిక రూపంలో అందజేశారు. ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి




ఎస్.సురేష్‌కుమార్ ఈ వివరాలను పరిశీలించి ఆమోదం తెలిపారు. ఉయ్యూరుకు మున్సిపాలిటీ హోదా కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం (పురపాలక, పట్టణాభివృద్ధిశాఖ) గెజిట్‌ను విడుదల చేసింది. మొత్తానికి చాలా కాలంగా ఎదురు చూస్తున్న ఉయ్యూరు ప్రజల కల నెరవేరింది.ఉయ్యూరు ఇకపై నగర పంచాయతీని మున్సిపాలిటీగా మార్చేందుకు మార్చి 17న కౌన్సిల్‌లో దీనికి సంబంధించిన తీర్మానం చేశారు. ఉయ్యూరుకు వచ్చే ఆదాయం, జనాభా పెరుగుదల వంటి అంశాలను పరిశీలించి ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. దీని ద్వారా ఉయ్యూరుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధులు వస్తాయి. ఉయ్యూరు గతంలో పంచాయతీగా ఉండేది.. 2011లో దానిని నగర పంచాయతీగా మార్చారు. ఇప్పుడు దాని స్థాయి మరింత పెరిగింది.. ద్వితీయ శ్రేణి మున్సిపాలిటీగా మారింది. ఉయ్యూరులో వనరులు బాగా ఉన్నాయి. ఆదాయం, జనాభా కూడా పెరుగుతోంది. పట్టణం కూడా విస్తరిస్తోంది.. ఈ విషయాలన్నింటినీ ప్రభుత్వం పరిశీలించింది. అందుకే మున్సిపాలిటీగా మార్చడానికి అంగీకరించింది. ప్రస్తుతం ఉయ్యూరులో 20 వార్డులు ఉన్నాయి.. ఇక్కడ 2500 టిడ్కో గృహాలతో పాటుగా 2450 జగనన్న కాలనీ ప్లాట్లు కూడా ఉన్నాయి. గత పదేళ్లలో పట్టణం బాగా అభివృద్ధి చెందింది. ఉయ్యూరులో ఆదాయం కూడా రూ.5 కోట్లకు పెరిగింది. మున్సిపాలిటీగా మారడం వల్ల ఉయ్యూరుకు ఎక్కువ నిధులు వస్తాయి. దీని ద్వారా మరింత అభివృద్ధి జరుగుతుందని భావిస్తున్నారు. ఉయ్యూరువాసులు ఈ నిర్ణయంపై హర్షం వ్యక్తం చేస్తున్నారు.. ఏపీ ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపుతున్నారు.

# చీకట్లో నడుస్తూ వెళ్తుండగా కనిపించింది చూసి హడలిపోయిన రైతు..

విజయనగరం: జిల్లా డెంకాడ మండలం గుణుపూరుపేటలో ఒక అరుదైన వింతజీవి హల్‌చల్ చేసింది. కొండ ప్రాంతం నుంచి రాత్రి సమయంలో గ్రామంలోకి ప్రవేశించింది ఆ వన్యప్రాణి. ఓ రైతు అటుగా వెళ్తూ ఆ ప్రాణిని చూసి చీకటిలో చూసి ఉలిక్కి పడ్డాడు. అనంతరం భయంతో అక్కడ నుంచి పరుగులు తీసి విషయాన్ని ఇతర గ్రామస్తులకు తెలియజేశాడు. దీంతో గ్రామస్తులు అంతా అక్కడికి చేరుకున్నారు. అప్పటికే ఆ వన్యప్రాణి పక్కనే ఉన్న మురికి కాలువలోకి దిగి వేగంగా అటూఇటూ పరిగెడుతూ హంగామా చేస్తుంది. దీంతో గ్రామస్తులు మరింత భయపడ్డారు. కొంతసేపటి తర్వాత అది ఒక ప్రదేశంలో ఆగిపోయింది. వెంటనే అదే అదునుగా గ్రామస్తులు అంతా కలిసి మెరుపు వేగంతో ఆ వన్యప్రాణిని ఒడిసి పట్టుకున్నారు. అయితే ఆ ప్రాణిని పట్టుకున్న తరువాత గ్రామస్తులు మరింత భయపడ్డారు. కారణం దాని ఒంటి నిండా పదునైన పొలుసులతో పట్టుకుంటే చెయ్యి కూడా తెగిపోయేలా కనిపించింది. వెంటనే దానిని అటవీశాఖ అధికారులకు అప్పగించాలని నిర్ణయించుకున్నారు. అలా అటవీ శాఖ అధికారులకు సమాచారం ఇవ్వడంతో డిప్యూటీ ఫారెస్ట్ రేంజర్ సుబ్బారావు తన సిబ్బందితో రాత్రి 11 గంటలకు చేరుకుని ఆ ప్రాణిని గ్రామస్తుల నుంచి సురక్షితంగా స్వాధీనం చేస్తున్నారు.ఆ వన్యప్రాణిని నిశితంగా పరిశించిన అధికారులు ఇదొక అరుదైన చిప్పల అలుగు అని నిర్ధారించారు. చిప్పల అలుగును కొన్ని ప్రాంతాల్లో పాంగోలిన్ అని కూడా పిలుస్తారు. పాంగోలిన్ అనేది కేవలం ఒక అరుదైన వన్యప్రాణి మాత్రమే కాదని, అది పర్యావరణ సమతుల్యతలో కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. ఇవి చీమలు, చెదలు వంటి కీటకాలను ఆహారంగా తీసుకుంటాయని, ఒక్కో పాంగోలిన్ రోజుకు వేలాది చీమలను తినగలదని, అలా పాంగోలిన్ వల్ల అడవులు చెదల దాడి నుంచి రక్షణ పొందుతాయని తెలిపారు. దీన్ని అడవులు గార్డెనర్‌గా చెబుతుంటారు. ముఖ్యంగా ఇవి ఆసియా, ఆఫ్రికా అడవుల్లో ఎక్కువగా సంచరిస్తూ మట్టిని తవ్వి రంధ్రాలు చేస్తాయని, ఆ రంధ్రాల్లో ఇతర జంతువులకు ఆశ్రయం అందిస్తాయని అన్నారు.అయితే ఈ పాంగోలిన్ జాతి అంతరించిపోతున్న జాతుల్లో ఒకటిగా గుర్తించబడింది. వాటి పొలుసులు, మాంసం కోసం అక్రమ రవాణా పెరిగిపోతుంది. ముఖ్యంగా చైనా, వియత్నాం వంటి దేశాల్లో మెడిసిన్ తయారీతో పాటు ఆహారంగా కూడా ఉపయోగిస్తారనే తెలుస్తుంది. దీన్ని ఇటీవల స్మగ్లర్లు తక్కువ ధరకు కొనుగోలు చేసి ఇతర దేశాలకు సరఫరా చేస్తూ అధిక ధరలకు విక్రయిస్తున్నట్లు తెలుస్తుంది. అలాంటి అరుదైన వన్యప్రాణిని కాపాడిన గ్రామస్తులను అటవీ శాఖ అధికారులు అభినందించారు.


అనంతరం ఆ అలుగును పక్కనే ఉన్న కొండప్రాంతంలో వదిలేశారు

## వీళ్లు మామూలోళ్లు కాదు.. ఏపీ మంత్రి బ్యాంక్ ఖాతాలకే ఎసరు పెట్టారు.. ఏకంగా..!



అమరావతి : సైబర్ క్రైమ్ నిత్యం ప్రతి ఒక్కరు ఎక్కడో ఒక దగ్గర వినే మాట..! చదువురాని నిరక్షరాస్యులు నుంచి ఉన్నత చదువులు చదువుకున్న వారి వరకు నిత్యం ఎవరో ఒకరు ఈ సైబర్ నేరగాళ్ల వలలో పడి నగదు పోగొట్టుకుంటున్నారు.ఇటు సామాన్య ప్రజల నుంచి ఏకంగా మంత్రుల వరకు ఈ సైబర్ నేరగాళ్ల వలలో చిక్కుకుంటున్నారు. ఫోన్ ట్రాప్ చేయడం.. బంధువులకు మెసేజ్ చేయడం.. లక్షల రూపాయలు నుంచి కోట్ల రూపాయలు అకౌంట్లోకి ట్రాన్స్‌ఫర్ చేయించుకోవడం ఇటీవల కాలంలో చాలానే చూశాం. తాజాగా ఆంధ్రప్రదేశ్ పురపాలక శాఖ మంత్రి నారాయణ నిర్వహించే విద్యాసంస్థలనే బురిడీ కొట్టించారు కేటుగాళ్లు. నారాయణ అల్లుడు పేరుతో సైబర్ నేరగాళ్లు ఇన్‌స్టిట్యూట్ అకౌంటెంట్ మెయిల్ చేసి బోల్తా కొట్టించారు. అర్జెంటుగా రూ.1.96 కోట్లు డబ్బు కావాలంటూ నారాయణ అల్లుడు పేరుతో మెసేజ్ చేసి నగదు ట్రాన్స్‌ఫర్ చేయించుకున్నారు.ఇటీవల కాలంలో సైబర్ క్రైమ్ సంఖ్య ఏపీలో భారీగా పెరిగింది. ఒక్క మెసేజ్ తో అకౌంట్లు ఖాళీయే పరిస్థితి నిత్యం మనం చూస్తూనే ఉన్నాం. అయితే సామాన్యుల నుంచి ఉన్నతస్థాయి లో ఉన్న వారు సైతం ఈ సైబర్ క్రైమ్ నేరగాళ్ల ఉచ్చులో చిక్కుకుంటున్నారు. ఒకసారి అకౌంట్లో నుంచి డబ్బు మాయమైతే తిరిగి రికవరీ చేసుకోలేని పరిస్థితిలో కొన్ని వేలమంది ఇబ్బందులు పడుతున్నారు. తాజగా ఒక్క మెసేజ్ తో రూ 1.96 కోట్లు నగదు ట్రాన్స్‌ఫర్ చేయించిన ఘటన నెల్లూరులో ఇటీవల కలకలం రేపింది. ఏపీ పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణ అల్లుడు పునీత్ ని బురిడీ కొట్టించారు సైబర్ నేరగాళ్లు.పునీత్ పేరుతో నారాయణ ఇన్‌స్టిట్యూట్ అకౌంటెంట్‌కు మెసేజ్ పెట్టారు సైబర్ నేరగాళ్ళు. అర్జెంటుగా రూ. 1.96 కోట్లు నగదు కావాలని బిజినెస్ డీల్ సంబంధించి నగదు ట్రాన్స్‌ఫర్ చేయాలంటూ ఒక అకౌంట్ నెంబర్ ఇచ్చారు. అయితే మెసేజ్ చేసింది సాక్షాత్తు మంత్రి నారాయణ అల్లుడు పునీత్ కావడంతో క్షణం ఆలోచించకుండా అకౌంటెంట్‌లోని నగదును సైబర్ నేరగాళు చెప్పిన అకౌంట్ కి ట్రాన్స్‌ఫర్ చేశారు. అయితే కొన్ని గంటలకే విషయం గుర్తించిన అకౌంటెంట్ సైబర్ క్రైమ్ జరిగిందంటూ యాజమాన్యానికి తెలిపింది. దీంతో సైబర్ క్రైమ్ జరిగిందని గుర్తించిన నెల్లూరు రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.బ్యాంక్ అకౌంట్ ఆధారంగా ఫోన్ నెంబర్ డీటెయిల్స్ తో విచారణ చేపట్టిన పోలీసులు ఉత్తరప్రదేశ్ కు చెందిన ముగ్గురు కలిసి ఈ సైబర్ క్రైమ్ చేసినట్లు గుర్తించారు. ఇప్పటికే ముగ్గురిలో అరవింద్ కుమార్, సంజీవ్ అనే ఇద్దరిని అరెస్ట్ చేసిన పోలీసులు మరో వ్యక్తి కోసం గాలిస్తున్నారు. అలాగే సైబర్ క్రైమ్ జరిగిన రూ.1.96 కోట్లలో రూ.1.40 కోట్లు నగదు ను ఫ్రీజ్ చేసినట్లు పోలీసులు తెలిపారు.

## వార్నీ ఇదెక్కడి విడ్డూరం



భారత రైల్వే చరిత్రలో తొలిసారిగా రైల్వే ట్రాక్‌ల మధ్య సోలార్ ప్యానెల్‌లను ఏర్పాటు చేయడం ద్వారా చారిత్రాత్మక ఘనత సాధించింది. ఈ నీలిరంగు సోలార్ ప్యానెల్‌ల ఫోటోలు, వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఇది ప్రజలలో ఉత్సుకతను రేకెత్తించింది. రైల్వే ట్రాక్‌ల మధ్య ఈ ప్యానెల్‌లను ఎందుకు ఏర్పాటు చేశారనే ప్రశ్న సామాన్యులలోనూ తలెత్తింది. పూర్తి వివరాల్లోకి వెళితే రైల్వే శాఖ వెల్లడించిన సమాచారం ప్రకారం, ఈ సోలార్ ప్యానెల్ వ్యవస్థలో మొత్తం 28 ప్యానెల్‌లను ఏర్పాటు చేశారు. మొత్తం సామర్థ్యం 15 కిలోవాట్లు. రైల్వే మంత్రిత్వ శాఖ తన అధికారిక %శ% ఖాతాలో పోస్ట్ చేయడం ద్వారా ఈ ప్రాజెక్ట్ గురించి తెలిసింది. ఈ సౌర ఫలకాలు రైల్వేల విద్యుత్ అవసరాలను తీర్చడంలో సహాయపడటం లక్ష్యంగా పనిచేస్తాయి. స్వచ్ఛమైన శక్తి వినియోగాన్ని ప్రోత్సహించాలనే భారతదేశ ఆత్మనిర్భర్ భారత్ కలలో ఇది కూడా ఒక భాగం.భారతదేశం సోలార్ ప్యానెల్ తయారీ రంగంలో కూడా రికార్డు సాధించింది. భారతదేశం యాక్సెప్టెడ్ లిస్ట్ ఆఫ్ మోడల్స్ అండ్ మాన్యుఫ్యాక్చరర్స్ (ఎల్‌ఎమ్ఎమ్) కింద 100 జి డబ్ల్యూ సోలార్ ప్యానెల్ తయారీ సామర్థ్యాన్ని సాధించింది. దేశ సౌరశక్తి తయారీ వ్యవస్థను బలోపేతం చేయడంలో, క్లీన్ ఎనర్జీని ఉపయోగించాలనే ప్రపంచ లక్ష్యాన్ని సాధించడంలో ఇది ఒక ముఖ్యమైన అడుగు.2014లో కేవలం 2.3 జి డబ్ల్యూగా ఉన్న దేశ సోలార్ ప్యానెల్ తయారీ సామర్థ్యం ఇప్పుడు 100 జి డబ్ల్యూకి పెరిగిందని, ఇది దేశం సాధించిన అద్భుతమైన పురోగతిని చూపిస్తుందని కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి ఒక ఎక్స్-పోస్ట్ ప్రకటనలో ఈ విజయాన్ని ప్రశంసించారు. ఈ విజయానికి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దార్శనిక నాయకత్వం, తయారీని పెంచిన పిఎల్ఐపథకం వంటి కార్యక్రమాలు కారణమని ఆయన అన్నారు.ఈ రెండు విజయాలు భారతదేశ స్వచ్ఛ ఇంధన రంగంలో, ఆత్మనిర్భర్ భారత్ లక్ష్యం వైపు ప్రయాణంలో ముఖ్యమైన మైలురాళ్ళుగా అభివర్ణించారు. రైల్వేల ఈ వినూత్న ప్రాజెక్ట్, సౌరశక్తి రంగంలో సాధించిన విజయం దేశం స్థిరమైన భవిష్యత్తుకు ఒక మార్గదర్శిగా నిలుస్తాయి.

## ఏనుగులతో భయం భయం.. గజ యాప్ తీసుకొచ్చిన సర్కార్.. ఎలా పనిచేస్తుందంటే..?



అమరావతి : ఆంధ్రప్రదేశ్‌లోని పార్వతీపురం మన్యం జిల్లాలో ఏనుగుల సంచారం కారణంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం ఒక నూతన యాప్‌ను ప్రవేశపెట్టింది. 'గజ' పేరుతో అందుబాటులోకి వచ్చిన ఈ మొబైల్ యాప్.. రాష్ట్రంలో తొలిసారిగా ఏనుగుల కదలికలు, వాటి వల్ల ఎదురవుతున్న ఇబ్బందులను క్షణాల్లో తెలుసుకునేలా రూపొందించబడింది. జిల్లాలో ఏనుగుల సంచారం మొదలైనప్పటి నుంచి ప్రజలు ఎప్పుడు ఏం జరుగుతుందోనని ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికే 13 మంది ఏనుగుల దాడుల్లో మరణించగా, కోట్ల విలువైన పంటలు నాశనమైనట్లు అధికారులు అంచనా వేస్తున్నారు. ప్రస్తుతం పార్వతీపురం, పాలకొండ ప్రాంతాల్లో రెండు గ్రూపులుగా విడిపోయి 13 ఏనుగులు తిరుగుతుండడం స్థానికులను భయాందోళనకు గురిచేస్తుంది.

**గజ యాప్ వల్ల ప్రయోజనాలు..**

ఈ యాప్ ద్వారా ఏనుగులు తిరిగే ప్రాంతాలు, ప్రాణ నష్టాలు, పంట నష్టాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఇతర సమాచారాన్ని నమోదు చేస్తారు. ఎక్కడైనా ప్రమాదం జరిగితే, యాప్ ద్వారా వెంటనే అధికారులకు సమాచారం అందుతుంది. దీంతో సిబ్బంది తక్షణమే ఘటనా స్థలానికి చేరుకుని సహాయం అందించవచ్చు. ఇది ఏనుగుల వల్ల ఎదురయ్యే ఇబ్బందులను తగ్గించడంలో కీలక పాత్ర పోషిస్తుందని అధికారులు భావిస్తున్నారు. ఈ యాప్ పనితీరును మరింత సమర్థవంతం చేసేందుకు, క్షేత్రస్థాయి సిబ్బందికి శిక్షణ ఇవ్వాలని నిర్ణయించారు. డిస్ట్రిక్ట్ ఫారెస్ట్ ఆఫీసర్ ప్రసూన ఈ ఏర్పాట్లు చేస్తున్నారు. సెక్షన్ అధికారులు, బీట్ సిబ్బందికి ప్రత్యేక తరగతులు నిర్వహిస్తారు. ఆ తర్వాత వారి మొబైల్ ఫోన్లలో యాప్‌ను డౌన్‌లోడ్ చేయించి, రోజువారీ వివరాలు నమోదు చేసేలా ప్రోత్సహిస్తారు. ఈ విధానం ద్వారా ఏనుగుల కదలికలను రియల్ టైమ్‌లో ట్రాక్ చేయవచ్చు. స్థానికులకు ముందస్తు హెచ్చరికలు ఇవ్వవచ్చు.మన్యం జిల్లా వ్యాప్తంగా ఏనుగుల సమస్య ఎంత తీవ్రంగా ఉందంటే.. రైతులు తమ పంటలను కాపాడుకోవడానికి రాత్రిపూట కాపలా కాస్తున్నారు. కొన్ని గ్రామాల్లో పాఠశాలలు మూసివేశారు. పిల్లలు బయటకు వెళ్లడానికి భయపడుతున్నారు. గజ యాప్ ద్వారా ఈ పరిస్థితులు మారుతాయని స్థానికులు ఆశిస్తున్నారు. అటవీశాఖ అధికారులు ఇప్పటికే పలు గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, యాప్ ఉపయోగాన్ని వివరిస్తున్నారు. ఏనుగులను బాధపెట్టకుండా వాటి సహజ ఆవాసాలను కాపాడుకుంటూ మానవుల భద్రతను హామీ ఇవ్వడమే ఈ యాప్ లక్ష్యమని అంటున్నారు అధికారులు. ప్రతి ఒక్కరూ ఈ యాప్ ను ఉపయోగించుకొని ఏనుగుల కదలికలను తెలుసుకొని ఏనుగుల బారి నుంచి రక్షణ పొందాలని కోరుతున్నారు అటవీ శాఖ అధికారులు.

## తిరుపతిలో అలా చేయటం సరికాదు.. మీ ప్రయత్నాలు విరమించుకోండి..

హైదరాబాద్: తిరుపతిలోని హాథిరాం బావాజీ మఠం కూల్చివేత నిర్ణయంపై బంజారా సమాజం నుంచి తీవ్ర ఆందోళన వ్యక్తం అవుతోంది. ఈ నిర్ణయం వారి మనోభావాలను దెబ్బతీస్తుందని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఆవేదన వ్యక్తం చేశారు. భక్తుల మనోభావాలను గౌరవించి, కూల్చివేత నిర్ణయాన్ని పునఃపరిశీలించాలని ఆమె ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును కోరారు.తిరుపతిలోని సుప్రసిద్ధ హాథిరాం బావాజీ మఠం భవనం కూల్చివేతకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది. హాథిరాం బావాజీని తమ కులదైవంగా ఆరాధించే బంజారా, లంబాడీ సమాజం మనోభావాలను దెబ్బతీసేలా ఈ చర్య ఉందని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఆందోళన వ్యక్తం చేశారు. భక్తుల మనోభావాలను పరిగణనలోకి తీసుకుని, కూల్చివేత నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని ఆమె ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును కోరారు.తిరుపతిలో ఉన్న హాథిరాం బావాజీ మఠం భవనం చాలా పురాతనమైనది. మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు ఈ భవనం శిథిలావస్థకు చేరిందని, దాని వల్ల ప్రమాదం పొంచి ఉందని పేర్కొన్నారు. ఈ విషయమై ఐఐటీ తిరుపతి నిపుణులతో ఒక నివేదిక తయారు చేయించారు. ఈ నివేదికలో మఠం భవనం ప్రమాదకరంగా ఉందని, కూల్చివేసి పునర్నిర్మించాలని నిపుణులు సూచించినట్లు అధికారులు తెలిపారు. ఈ నివేదిక ఆధారంగా, భక్తులు, వ్యాపారుల భద్రత దృష్ట్యా భవనాన్ని కూల్చివేసి కొత్తగా నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయించింది.హాథిరాం బావాజీ మఠం కూల్చివేత నిర్ణయం బంజారా సమాజాన్ని తీవ్రంగా కలచివేసింది. హాథిరాం బావాజీని తమ ఆధ్యాత్మిక గురువుగా, కులదైవంగా ఆరాధించే ఈ సమాజం, మఠం కూల్చివేతను తమ చరిత్ర, సంస్కృతిపై దాడిగా భావిస్తోంది. గతంలో తిరుమల తిరుపతి దేవస్థానం (%ుణ%) బాధ్యతలను హాథిరాం బావాజీ మఠం నిర్వహించిందని, ఈ మఠానికి వేల ఎకరాల భూములు ఉన్నాయని, అయితే ఆ భూముల నిర్వహణపై గతంలో వివాదాలు తలెత్తాయని బంజారా సంఘాల ప్రతినిధులు గుర్తు చేస్తున్నారు.బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ట్వీట్ చేస్తూ.. ఈ మఠం బంజారా సమాజానికి కేవలం ఒక



భవనం కాదని, వారి ఆధ్యాత్మిక, సాంస్కృతిక వారసత్వానికి ప్రతీక అని తెలిపారు. కూల్చివేత నిర్ణయం భక్తుల మనోభావాలను తీవ్రంగా దెబ్బతీస్తోందని అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జోక్యం చేసుకొని ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకునేలా చర్యలు తీసుకోవాలని ఆమె విజ్ఞప్తి చేశారు. కాగా, గతంలో ఇదే అంశంపై ఎమ్మెల్సీ కవిత టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడును బంజారా పీఠాధిపతులతో కలిసి కలిశారు. కూల్చివేత నిర్ణయంపై పునరాలోచన చేయాలని కోరారు.

## ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు గుడ్‌న్యూస్.. రేవంత్ సర్కార్ కీలక నిర్ణయం

హైదరాబాద్: తెలంగాణలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థుల పోషకాహార లోపాన్ని నివారించడానికి ప్రభుత్వం రాగి జావ పంపిణీ చేయనుంది. శ్రీ సత్యసాయి అన్నపూర్ణ ట్రస్ట్ సహకారంతో ఈ కార్యక్రమం కొనసాగుతోంది. దీనికి ప్రభుత్వం రూ.14 కోట్లు కేటాయించింది. విద్యార్థులకు రాగి జావ అందించినందుకు వంట కార్మికులకు ప్రోత్సాహకంగా ఒక్క స్టూడెంట్‌కు రూ. 25 పైసలు ఇవ్వనున్నారు.రాష్ట్రంలోని సర్కారు పాఠశాలల్లో చదువుకునే పేద విద్యార్థుల ఆరోగ్యానికి, పోషకాహార లోపాన్ని నివారించడానికి తెలంగాణ ప్రభుత్వం ఒక ముఖ్యమైన నిర్ణయం తీసుకుంది. ఇకపై ప్రభుత్వ పాఠశాలల్లోని పిల్లలకు రాగి జావ అందించనున్నారు. ఈ పథకం అమలు కోసం పాఠశాల విద్యాశాఖకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. గత రెండేళ్లుగా ఈ రాగి జావ పంపిణీ కార్యక్రమం శ్రీ సత్యసాయి అన్నపూర్ణ ట్రస్ట్ సహకారంతో కొనసాగుతోంది. అయితే, ఈ కార్యక్రమానికి అయ్యే వ్యయంలో 40 శాతం భరించాలని ట్రస్ట్ ప్రతిపాదించింది. ఈ ప్రతిపాదనపై విద్యాశాఖ రెండు నెలలుగా ఎలాంటి నిర్ణయం తీసుకోకుండా తాత్సర్యం



చేసింది.ఈ విషయంపై పత్రికల్లో వార్తా కథనాలు రావడంతో స్పందించిన విద్యాశాఖ.. తాజాగా ఆ 40 శాతం వ్యయాన్ని భరించేందుకు అంగీకరించింది. ఈ నిర్ణయంతో రాగి జావ పంపిణీ కార్యక్రమం మరింత పటిష్టంగా అమలు కానుంది. రాగి జావ పంపిణీ పథకానికి ఏడాదికి సుమారు రూ.37 కోట్లు ఖర్చు అవుతుందని అంచనా. ఇందులో రాష్ట్ర ప్రభుత్వం తన వాటాగా సుమారు రూ.14 కోట్లు ఇవ్వనుంది. ఈ నిధులతో పిల్లలకు ఉదయం అల్పాహారంలో భాగంగా రాగి జావ అందించబడుతుంది. ఇది వారికి అవసరమైన పోషకాలను అందించి, ఆరోగ్యంగా ఉండటానికి తోడ్పడుతుంది.ఇప్పటివరకు మధ్యాహ్న భోజనం వంట కార్మికులు ఉదయం పూట అదనంగా రాగి జావ తయారు చేసి పిల్లలకు అందించేవారు. ఈ పనికోసం వారు అదనపు సమయం కేటాయించాల్సి వచ్చేది. వారి శ్రమను గుర్తించిన ప్రభుత్వం.. ఒక్కో విద్యార్థికి రాగి జావ అందించినందుకు 25 పైసలు చొప్పున ప్రోత్సాహకం ఇవ్వాలని నిర్ణయించింది. అంటే, 100 మంది విద్యార్థులు ఉన్న పాఠశాలలో రోజుకు రూ.25 అదనంగా వంట కార్మికులకు అందుతుంది. ఇది వారి కష్టానికి గుర్తింపుగా, వారిని ప్రోత్సహించే చర్యగా అధికారులు భావిస్తున్నారు.ఈ పథకం ప్రధాన లక్ష్యం ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులలో పోషకాహార లోపాన్ని నివారించడం. చాలామంది పేద పిల్లలకు ఇంట్లో సరైన అల్పాహారం లభించదు. ఉదయం పాఠశాలకు వచ్చిన వెంటనే రాగి జావ తాగడం వల్ల వారికి శక్తి లభించి, చదువుపై మరింత శ్రద్ధ పెట్టే అవకాశం ఉంటుంది. ఈ కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో అమలు కానుంది.

# Green Leap: Biostimulants to redefine sustainable farming

As the world grapples with the dual challenges of climate volatility and soil degradation, India is quietly scripting a new chapter in agricultural transformation. At the heart of this transition are biostimulants — naturally derived agri-inputs that empower plants to thrive under stress, improve nutrient use efficiency, and enhance yields without resorting to synthetic chemicals or pest control agents.Biostimulants are sourced from seaweed extracts, humic and fulvic substances, amino acids, vitamins, and beneficial microbes, making them an essential component of both smallholder farms and export-driven plantations. Unlike conventional fertilisers or pesticides, biostimulants work by activating the plant's internal physiological functions, promoting resilience and performance in a climate-stressed environment. With rising acceptance in both organic and conventional systems, biostimulants are poised to redefine sustainable farming in India.The Indian biostimulant market is projected to reach USD 1.13 billion by 2032, growing at a CAGR of 15.64 per cent. This growth is driven by increasing demand for sustainable agricultural practices, Government support for eco-friendly inputs, and the need for climate-resilient crops. Biostimulants offer a promising solution to these challenges, enabling farmers to improve crop yields while reducing their environmental footprint.

India's Export Edge

India's rich biodiversity, vast arable land, and cost-efficient R&D capabilities make it a natural leader in bioluminescent innovation and exports. Indian companies already supply biostimulants to over 45 countries, with growing traction across Europe, Latin America, and Africa-regions aligning their policies with regenerative agriculture and sustainability goals. Forward-thinking Indian manufacturers are securing international certifications, such as REACH, ISO, EU 2019/1009, and GMP, to meet global compliance benchmarks.

MSMEs: Driving Local Innovation

India's Micro, Small, and Medium Enterprises (MSMEs) are at the forefront of the biostimulant surge, fostering localised innovations and last-mile delivery. However, many MSMEs face challenges such as high compliance costs, regulatory complexity, and limited access to testing infrastructure. To unlock the sector's full potential, stakeholders are advocating for a dedicated MSME-centric bio-input policy that includes:

Public-funded bioefficacy testing centers across Agro-climatic zones

Tiered licensing mechanisms for faster and more affordable approvals

Subsidised data generation schemes for regulatory and export compliance

Harmonised global standards to facilitate smoother trade access

ICAR: Research and Rural Impact

The Indian Council of Agricultural Research (ICAR) holds a transformative role in democratising biostimulant technology. ICAR can play a crucial part in developing Standard Operating Procedures (SOPs), validating crop-specific manufacturing protocols and bioefficacy benchmarks, and providing low-cost access to data and formulations for MSMEs. Such institutional support can reduce India's dependence on proprietary foreign technologies, encourage open innovation, and build science-backed scalability across domestic and international markets.

To consolidate its position as a global biostimulant hub, India must now take bold policy steps. This includes:

Export subsidies under the Agri Export Policy

Eco-labelling and blockchain-based traceability frameworks

Public-private R&D partnerships tailored to regional crop needs

Bilateral trade agreements on sustainable input exchange

Already, Indian firms are exporting biostimulants to countries like Bangladesh, Vietnam, UAE, Egypt, Spain, and Kenya, with over 40 registered formulations and a growing global footprint. India's green leap is not just a possibility; it's a reality that's unfolding before our eyes. With biostimulants at the forefront of this transformation, India is poised to create a new green export vertical.As we move forward, it's essential to recognise the potential of biostimulants in shaping India's sustainable agriculture strategy and global trade ambitions. By supporting the growth of this sector, we can empower Indian farmers, promote eco-friendly practices, and create a more sustainable future for generations to come.

# Reducing carbon footprint of apparel sector

Minimising this large ecological footprint of the apparel sector requires a fundamental rethinking of our approach to clothing and fashion. The various facets of the circular economy offer options; on one hand, to choose for eco-friendly clothing, and on the other, to allow individuals to stay stylish and socially acceptedAmidst a world grappling with multiple environmental crisis — from global warming and toxic waste to air pollution and biodiversity loss — many of us remain unaware of how our clothing and fashion choices contribute to these crises.An estimated 10 per cent of global carbon emissions come from textile industry, surpassing those from international aviation and maritime shipping combined. The textile industry also ranks third in water degradation.Alarmingly, garment waste is India's third largest municipal waste source, taking up to 100 years to decompose. The entire cycle of clothing production, consumption and disposal leaves a substantial ecological footprint.Minimising this large ecological footprint of the apparel sector requires a fundamental rethinking of our approach to clothing and fashion. How often do we pause to take stock of the garments adoring our closets? If we were to tally up our clothing possessions, the sheer number might be astonishing; and might also reveal a striking contradiction between our needs and our buying habits.In India, numerous occasions from cultural celebrations to personal milestones like weddings and birthdays, each demand their own stylish splendour.In the era of consumerism and fast fashion, repeating outfits across multiple events can feel like a social transgression, compelling us to constantly acquire new attire.This relentless cycle of accumulation not only leads to unused garments cluttering our cupboard, but also contributes significantly to ecological footprint.

Reuse Recycle Reduce

The various facets of the circular economy offer options, on one hand, to choose for eco-friendly clothing, and on the other, to allow individuals to stay stylish and socially accepted while minimising the need to own numerous clothes.Circular fashion principles like sorting, grading, recycling, and redesigning reduce ecological footprint by minimising waste.In recycling, fibres extracted from used textiles as also polyester from plastic bottles, are being repurposed to create new fabrics. Major global brands, including those operating in India, are increasingly incorporating recycled fibres into their production processes, driven by both environmental concerns and consumer demand for sustainable products. Marks & Spencer, for example, is committed to sustainability in its clothing production.The brand ensures that the cotton used in its garments is either organic or sourced from recycled materials. Furthermore, it has set a goal to use only recycled polyester by 2025.Similarly, the H&M Group has made significant strides in integrating recycled materials into its products. In 2023, 25 per cent of the materials used were recycled, with a target to increase this to 50 per cent by 2030.To further enhance sustainability efforts and transparency, the Higg Index, developed by the Sustainable Clothing Alliance (SCA) in the United States, offers an online self-assessment tool to provide valuable insights to promote responsible practices in the fashion industry.In another approach to recycling, discarded clothing and factory waste from garment production are salvaged and repurposed through cutting, reassembling, or refurbishment to create new garments.Patchwork denim stands out as a prime example of this refurbished product category.Although refurbished, remanufactured, and redesigned garments crafted from discarded materials cater to high-end clientele in the global North markets, their popularity remains relatively limited in India.The most critical yet underexplored facet of circularity with tangible potential to advance environmental sustainability in India is rental fashion.While informal clothes exchanges among friends and relatives have long been part of Indian culture, formalised clothing rental services offer a more structured and scalable approach.These services allow individuals to rent garments for a set duration and also contributes their own pieces for others to use. Renting high-end Indian traditional attires like wedding sarees or lehengas for women and sherwani or suit for men can be particularly popular.It underscores the potential for innovative solutions to address sustainability concerns while still enables individuals to access a variety of outfits without the need for repeated use, avoid overspend their money and overuse of global precious resources.




The global trends

According to Global Data, the global clothing rental market reached a value of US$ 6.2 billion in 2023, with North America leading as the largest market, followed by Europe and Asia.By Rotation, a UK-based peer-to-peer fashion rental mobile app, encourages members to rent clothes they need and lend the ones they use occasionally.Since its launch in 2019, the app has amassed over 150,000 users. Ralph Lauren, the renowned fashion designer from New York City, ventured into the rental market by introducing a subscription service in the US in 2021, with plans starting at US$125 per month.This market is projected to grow to US$ 4.4. billion by 2028. Meanwhile, the Indian online apparel rental market is estimated to be worth US$ 3-4 billion, indicating significant potential for further growth and expansion.Although there is no available data, anecdotal evidence suggests that the practice of renting clothes, especially for wedding, is most prevalent in the state of Gujarat.A survey conducted by Rent the Runway found that rented clothes resulted in a 24 per cent reduction in energy use, a 6 per cent decrease in water use, and a 3 per cent reduction in CO2 emissions compared to retail purchased clothes.However, the advantages of clothing rental exten beyond environmental conservation. By allowing multiple users to access and enjoy fast fashion garments, rental services promote equitable consumption, with rental fees typically ranging from 10-15 per cent of the item's original costs. Despite these potential benefits, the widespread adoption of clothing rental faces challenges, particularly regarding hygiene standards and logistical issues such as dry cleaning and delivery. Moreover, the seasonal nature of demand, with peaks during wedding seasons, presents a unique challenge for service providers, especially in countries like India.

Conclusion

In conclusion, the emergence of apparel rental services presents a captivating opportunity to merge style, social status with ecological sustainability, demonstrating that mindful consumption can coexist with fashion-forward choices. Ultimately, embracing clothing rental and other circular fashion practices can not only reduce waste and minimise resource consumption but also inspire a broader shift toward more sustainable lifestyles.Through collective action of stakeholders, including producers, consumers, and the broader apparel industry, conscious choices can pave way for a future where style and sustainability seamlessly coexist, leading to an environmentally responsible tomorrow.

The writer is Delhi-based Environmental Social Scientist. She served as an Assistant Professor at Ambedkar University Delhi and holds a PhD from the Sustainable Consumption Institute at the University of Manchester,

# Alarming Trend: Indian Students Declining in UK!



It has become increasingly common for the Indian student population to travel to the United States and United Kingdom for better employment and study opportunities. It needs to be said that United Kingdom of the popular choices apart from the United States when it comes to the Indian student community. However, the latest trend is turning out to be different as the number of Indian students in the United Kingdom has been on a steady decline.The number of Indian students going to the United Kingdom for higher education has shown signs of decline, raising concerns about the future of student mobility.According to a report by the British Home Office, the growth that India enjoyed in recent years has now slowed down due to new restrictions and policy changes.By June this year, 98,014 Indian students received UK study visas. While this figure still appears strong, experts point out that the overall momentum is weakening. In the previous years, Indian numbers had risen sharply, but the pace is now much lower.At the same time, dependent visas for Indian families have faced a steep cut. Around 2,715 dependents were granted visas this year, but the number has fallen by nearly 30% compared to last year.Analysts say that the stricter British immigration rules, especially limiting dependents, are discouraging many Indian families from choosing the UK. Rising costs of living, uncertainty in job opportunities after studies, and competition from other countries like Canada and Australia are also adding to the decline.The trend suggests that, unless policies become more student-friendly, the UK may see a further drop in interest among Indian students in the coming years.

# Immigration Decline In US: Good Or Bad?




It is already known that the United States of America under the leadership of President Donald Trump has started to largely cut down on the immigration entries. Trump has made it extremely clear that his country is not open for reckless immigration and has imposed civil restrictions in this regard.America, once known as the "land of dreams," is now facing a decline in immigration. For many decades, millions of people from across the world moved to the U.S. in search of education, jobs, and a better life. Immigrants played a major role in building the American economy and shaping its culture. But in recent years, the number of people moving to the U.S. has dropped sharply.Experts say there are many reasons for this change. The cost of living in the U.S. has become very high, especially housing and healthcare. At the same time, other countries like Canada, Australia, and even parts of Europe are offering easier immigration rules and better opportunities for skilled workers. Many young professionals are choosing those destinations instead of America.Stricter U.S. visa rules and long waiting times have also discouraged many families. Students who once saw America as the top destination for education are now exploring other countries that provide good universities at lower costs.This decline in immigration is starting to affect America's workforce and economy. Sectors like technology, healthcare, and research depend heavily on foreign talent. If the trend continues, experts warn that the U.S. may lose its global edge, making the "American dream" weaker than before.

# Racist Slurs Against India: American Facing Backlash!




It is an established predicament that the Indian community had historically been facing a lot of targeted negativity and racism in recent past. Now, an American influencer and writer, Charles Haywood, created controversy after making a comment about India on social media.He wrote, "1.5 billion people, zero achievements," suggesting that Indians have not achieved anything important in the modern era. He even claimed that no Indian had done anything of true global significance.This statement quickly spread online and received huge criticism. Many people in India and around the world called it ignorant, offensive, and racist.Social media users reminded him of India's many contributions in science, mathematics, medicine, technology, space research, literature, and culture. They also highlighted achievements of the Indian diaspora across the globe, including top CEOs, scientists, and Nobel Prize winners.Critics argued that India has a long history of great inventions and continues to make progress in space missions, IT, and global leadership. They pointed out that dismissing such a large and diverse country with one negative comment shows a lack of knowledge and respect.The incident shows how one careless statement can spark anger and debate on the internet. It also reminds us that public figures have a responsibility to be careful and respectful when speaking about other countries and cultures.

# Will CBN Support INDIA Candidate? What's Happening?



It is already known that the NDA had announced CP Radhakrishnan as its candidate for the upcoming vice president election. And on the other hand INDIA Alliance has announced Sudershan Reddy as their candidate for the vice presidential election.And now, Andhra Pradesh Chief Minister N. Chandra babu Naidu has made a strong statement regarding the upcoming Vice President elections. He said that since the Telugu Desam Party is in alliance, there is no question of supporting any other candidate. According to him, the party has always valued ethics and credibility, principles that have been upheld consistently for over five decades by its leadership.Naidu expressed full support for CP Radha krishnan, the Governor of Jharkhand, who is being projected as the ruling alliance's nominee.He desc ribed Radhakrishnan as the best candidate for the Vice President's post and appealed to all political groups to extend their support to him. The Chief Minister stressed that with the alliance holding a comfortable majority, there should be no doubt about securing victory in the elections.He further criticized the opposition, stating that their decision to put forward another candidate was purely a political strategy with no real purpose.He emphasized that such moves would not influence the outcome because the numbers are clearly in favor of the alliance. Naidu concluded by saying that the Vice Pr esident election should focus on merit and leadersh ip qualities rather than unnecessary political rivalry.


# Amaravati Cricket Stadium!



It is already known that the NDA government has strongly taken up the sports infrastructure project in Andhra Pradesh. After several years, the IPL action has returned to the Vizag city in Andhra Pradesh, followed by the ongoing Andhra Premier League.In this context, the latest developments are suggesting that the government of Andhra Pradesh has finally announced the Amaravati cricket stadium project officially.This new project is intended to develop a world-class cricket Stadium in Amravati with seating capacity of 60,000, which makes it one of the biggest sporting venues in India.The best thing about this stadium is, it is a multi purpose facility. While it primarily serves as a cricket Stadium, it can later be altered and used for other sports and activities as well.The Andhra Cricket Association (ACA) President and Vijayawada MP, Kesineni Shivanath, announced plans to build the second-largest cricket stadium in India in Amaravati, the capital of Andhra Pradesh.The estimated cost for this project is in the range of ?300 crore and the state government is proposed to allocate 40 acres for the same. While the exact construction timeline is not yet revealed, the chances are that this project could be completed by the 2029 Andhra Pradesh election.

రాయల్ జర్నలిజం
ద్వి భాషా దినపత్రిక
ROYAL JOURNLISAM







# ఆసియా కప్ బంగ్లా జట్టు ప్రకటన.. స్టార్ ప్లేయర్ ఎంట్రీ!



ఆసియా కప్ 2025 కోసం బంగ్లాదేశ్ తమ జట్టును ప్రకటించింది. ఈ టోర్నమెంట్‌లో లిట్టన్ దాస్ బంగ్లాదేశ్ జట్టుకు నాయకత్వం వహిస్తాడు. బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు శుక్రవారం 16 మంది సభ్యులతో కూడిన జట్టును ప్రకటించింది. లిట్టన్ దాస్ కెప్టెన్‌గా వ్యవహరించనున్నాడు. వికెట్ కీపర్–బ్యాటర్ నూరుల్ హసన్ 2022లో ఆస్ట్రేలియాలో జరిగిన ఐసీసీ పురుషుల టీ20 ప్రపంచ కప్‌లో చివరిసారిగా బంగ్లాదేశ్ తరపున ఆడాడు. ఆసియా కప్ ప్రారంభానికి ముందు బంగ్లాదేశ్ జట్టు నెదర్లాండ్స్‌తో మూడు టీ20 మ్యాచ్‌ల సిరీస్ ఆడనుంది. ఈ సిరీస్‌లో ఆసియా కప్‌కు ఎంపికైన ఆటగాళ్లే పాల్గొంటారు. ఈ మ్యాచ్‌లు ఆగస్టు 30, సెప్టెంబర్ 1, సెప్టెంబర్ 3 తేదీలలో సిల్హెట్ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియంలో జరుగుతాయి.లిట్టన్ దాస్ కెప్టెన్సీలో బంగ్లాదేశ్ జట్టు శ్రీలంకపై మొదటిసారిగా టీ20 సిరీస్ గెలిచింది. ఆ తర్వాత స్వదేశంలో పాకిస్థాన్‌పై కూడా టీ20 సిరీస్ గెలిచింది. ఈ జట్టులో స్టార్ పేసర్లు ముస్తాఫిజుర్ రెహ్మాన్, తస్కిన్ అహ్మద్ కూడా ఉన్నారు. సౌమ్య సర్కార్, మెహెదీ హసన్ మీరాజ్, తన్వీర్ ఇస్లాం, హసన్ మహమూద్‌ను ఆసియా కప్ కోసం స్టాండ్‌బై ఆటగాళ్లుగా ఎంపిక చేశారు.ఆసియా కప్, నెదర్లాండ్స్ సిరీస్ కోసం బంగ్లాదేశ్ జట్టు: లిట్టన్ కుమార్ దాస్ (కెప్టెన్), తంజిద్ హసన్, పర్వేజ్ హుస్సేన్ ఎమోన్, సైఫ్ హసన్, తౌహిద్ హృదయ్, జేకర్ అలీ అనిక్, షమీమ్ హుస్సేన్, కాజీ నూరుల్ హసన్ సోహన్, మెహెదీ హసన్, రిషాద్ హుస్సేన్, నసుమ్ అహ్మద్, ముస్తాఫిజుర్ రెహ్మాన్, తంజిమ్ హసన్ సాకిబ్, తస్కిన్ అహ్మద్, షోరిఫుల్ ఇస్లాం, మహమ్మద్ సైఫుద్దీన్.ఆసియా కప్ 2025లో బంగ్లాదేశ్ జట్టు హాంగ్ కాంగ్, ఆఫ్ఘనిస్తాన్, శ్రీలంకతో గ్రూప్–బిలో ఉంది. ఆసియా కప్ సెప్టెంబర్ 9న ప్రారంభమై, సెప్టెంబర్ 28న ఫైనల్‌తో ముగుస్తుంది. ఈసారి టోర్నమెంట్ మ్యాచ్‌లు యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ లోని రెండు నగరాలు అబుదాబి, దుబాయ్‌లలో జరుగుతాయి.

# ఆసియా కప్‌కు ముందు టీమిండియాకు షాక్.. ఆస్పత్రిలో చేరిన స్టార్ క్రికెటర్?



ఆసియా కప్ 2025 కోసం భారత జట్టులో చోటు దక్కించుకున్న వికెట్ కీపర్, బ్యాటర్ సంజు శాంసన్‌కు సంబంధించి ఆందోళన కలిగించే వార్తలు వెలుగులోకి వచ్చాయి. టోర్నమెంట్ ప్రారంభం కావడానికి కొన్ని వారాల ముందు సంజు శాంసన్ ఆస్పత్రిలో చేరినట్లు తెలిసింది. ఈ వార్త అభిమానులలో, భారత క్రికెట్ వర్గాల్లో ఆందోళన కలిగిస్తోంది."కేరళక్రికెట్ లీగ్"లో కొచ్చి బ్లూ టైగర్స్ జట్టుకు నాయకత్వం వహిస్తున్న సంజు శాంసన్, ఆగస్టు 21న మధ్యాహ్నం 3 గంటలకు ఆస్పత్రిలో ఉన్నారని ఆయన భార్య చారులత రమేష్ తన ఇన్‌స్టాగ్రామ్ స్టోరీలో వెల్లడించారు. ఆసక్తికరమైన విషయం ఏమిటంటే.. అదే రోజు రాత్రి 7:45 గంటలకు సంజూ శాంసన్ కేరళ క్రికెట్ లీగ్ మ్యాచ్‌లో పాల్గొన్నారు. ఇది అభిమానులలో ఆందోళనను రేకెత్తించింది. మ్యాచ్‌లో సంజు శాంసన్ మైదానంలో ఉండడం, ఆడేందుకు సిద్ధంగా ఉన్నట్లు చూపించినప్పటికీ, ఆసుపత్రికి వెళ్లడానికి గల కారణంపై ఇంకా అనుమానాలు ఉన్నాయి.ఆసుపత్రిలో చికిత్స తీసుకున్నప్పటికీ, సంజు శాంసన్ తన బాధ్యతను నిర్వర్తించారు. కేసీఎల్ 2025లో అదానీ త్రివేండ్రం రాయల్స్‌తో జరిగిన మ్యాచ్‌లో సంజు శాంసన్ జట్టు కొచ్చి బ్లూ టైగర్స్ 8 వికెట్ల తేడాతో విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో శాంసన్‌కు బ్యాటింగ్ చేసే అవకాశం రాలేదు. అయితే, ఈ నెల ప్రారంభంలో గ్రీన్‌ఫీల్డ్ స్టేడియంలో జరిగిన ఒక ఫ్రెండ్లీ టీ20 మ్యాచ్‌లో సంజు 36 బంతుల్లో 54 పరుగులు చేసి అద్భుతంగా ఆడాడు.సంజు శాంసన్ ఆస్పత్రిలో ఎందుకు చేరారనే విషయంపై పూర్తి వివరాలు ఇంకా తెలియరాలేదు. ఒకవేళ అతని గాయం తీవ్రమైనదే అయితే అది టీమిండియాకు, సెలెక్టర్లకు ఒక సమస్యగా మారవచ్చు. ఆసియా కప్‌లో సంజు శాంసన్ అభిషేక్ శర్మతో కలిసి ఓపెనింగ్ చేసే అవకాశం ఉంది. అతని ఆరోగ్యంపై స్పష్టత లేకపోవడం జట్టు ప్రణాళికలను ప్రభావితం చేయవచ్చు.

# మూవీ రివ్యూ : పరదా




నటీనటులు: అనుపమ పరమేశ్వరన్– దర్శన రాజేంద్రన్– సంగీత– రాగ్ మయూర్– రాజేంద్ర ప్రసాద్– గౌతమ్ మీనన్ తదితరులు
సంగీతం: గోపీసుందర్
ఛాయాగ్రహణం: మృదుల్ సుజిత్
కథ: పూజిత శ్రీకంటి
స్క్రీన్ ప్లే: పూజిత శ్రీకంటి– ప్రవీణ్ కాండ్రేగుల– ప్రహాస్ బొప్పుడి
నిర్మాతలు: శ్రీనివాసులు– విజయ్ డంకాడ– శ్రీధర్ మక్కువ
దర్శకత్వం: ప్రవీణ్ కాండ్రేగుల

సినిమా బండి.. శుభం.. లాంటి వైవిధ్యమైన చిన్న చిత్రాలతో ఆకట్టుకున్న యువ దర్శకుడు ప్రవీణ్ కండ్రేగుల నుంచి వచ్చిన కొత్త చిత్రం.. పరదా. అనుపమ పరమేశ్వరన్.. దర్శన రాజేంద్రన్ ముఖ్య పాత్రలు పోషించిన ఈ సినిమా ఈ రోజే ప్రేక్షకుల ముందుకు వచ్చింది. దీని విశేషాలేంటో చూద్దాం పదండి.

**కథ:**

పడతి అనే గ్రామంలో ఓ వింత ఆచారం ఉంటుంది. ఆ ఊరిలో మహిళలు ఎవ్వరూ బయటి మగవారికి ముఖం చూపించకూడదు. ముఖాన్ని పరదాతో కప్పుకోవాలి. ఈ షరతును మీరితే ఊరి దేవత శాపం ఆ గ్రామం మీద పడి అనర్థాలు జరుగుతాయని భావిస్తారు. ఆ గ్రామానికి చెందిన సుబ్బలక్ష్మి (అనుపమ పరమేశ్వరన్) ఊరి కట్టుబాట్లను గౌరవిస్తూ ఎక్కడా ముఖానికి పరదా తొలగిపోకుండా జాగ్రత్త పడుతుంటుంది. ఆమె ప్రేమించిన అబ్బాయికి తన ముఖం చూపించదు. తన ముఖమూ సుబ్బలక్ష్మి చూడదు. ఆమె ఇష్టపడ్డ అబ్బాయితోనే నిశ్చితార్థానికి సిద్ధమవుతున్న సమయంలో తన ముఖచిత్రం ఒక మ్యాగజైన్లో పడడం.. అది ఊరి వాళ్లకు తెలియడంతో కలకలం రేగుతుంది. ఊరి కట్టుబాటు ప్రకారం సుబ్బలక్ష్మి ఆత్మాహుతికి పాల్పడాల్సిన పరిస్థితి తలెత్తుతుంది. మరి ఆ శిక్షను సుబ్బలక్ష్మి తప్పించుకోగలిగిందా.. అందుకోసం ఆమె ఎంత వరకు పోరాడింది.. చివరికి ఏం జరిగింది అన్నది మిగతా కథ.

**కథనం–విశ్లేషణ:**

అనగనగా ఒక ఊరు.. ఆ ఊర్లో ఆడవాళ్లందరూ ముఖం కనిపించకుండా పరదా వేసుకుని తిరుగుతుంటారు. పొరపాటున బయటి మగాళ్లకు ముఖం చూపిస్తే.. అనర్థం జరిగిపోతుందట. ఆ అమ్మాయిని చంపేస్తారట. ఇదేం వింత ఆచారం.. ఈ రోజుల్లో ఇలాంటి ఊరు ఎక్కడుంటుంది? అనిపిస్తుంది కదా? 'పరదా'లో ఇలా చూపించారు అంటే.. అది బహుశా కొన్ని శతాబ్దాల కిందటి కథ అయ్యుంటుందేమో.. అందులోని పాత్రలన్నీ అడవి మనుషులేమో అనుకుంటాం. కానీ ఈ కథను వర్తమానంలో జరుగుతున్నట్లే చూపించారు. మరి ఈ రోజుల్లో ఉన్న పరిస్థితులకు ఆ కాన్సెప్ట్ ఎలా సింక్ అవుతుంది? తెర మీద జరిగేది నమ్మశక్యంగా అనిపించనపుడు అందులో ఉన్న ఎమోషన్ తో కనెక్ట్ కావడం కష్టమవుతుంది. పురుషులతో సమానంగా, వాళ్లను మించి మహిళలు సాధించి చూపిస్తున్న రోజుల్లో ఉంటూ.. మహిళలను ఈ ప్రపంచం తొక్కేస్తున్నట్లు పనిగట్టుకుని ప్రతి సన్నివేశాన్నీ తీర్చిదిద్దడం 'పరదా'లో ఉన్న మరో సమస్య. ఇందులో చెప్పాలనుకున్న విషయం మంచిదే అయినా.. కాన్సెప్ట్ రొటీన్ కు కొంచెం భిన్నంగా అనిపించినా.. రియాలిటీకి కొంచెం దూరంగా సన్నివేశాలను నడిపించడం.. ఒక దశ దాటాక ప్రీచీగా తయారవడంతో 'పరదా' ప్రేక్షకులను అనుకున్నంతగా ఎంగేజ్ చేయలేకపోయింది.

మంచి సందేశం ఇవ్వాలనుకున్న సినిమాలన్నీ గొప్ప సినిమాలు అయిపోవు. ఆ సందేశాన్ని ఎంత బాగా ప్రెజెంట్ చేశారు.. ప్రేక్షకులు కథతో ఎంతగా రిలేట్ అయ్యారన్న దాన్ని బట్టే ఆ సినిమా స్థాయి ఏంటన్నది నిర్ణయమవుతుంది. ఇప్పటికీ సమాజంలో పురుషాధిక్యత ఉందన్నది.. మహిళలు ఎదగడంలో కొన్ని అడ్డంకులు ఉన్నాయన్నది వాస్తవం. అదే సమయంలో మహిళలు అన్ని రంగాల్లో దూసుకెళ్లడానికి అవసరమైన అవకాశాలూ ఉన్నాయి. ఇలాంటి సానుకూల వాతావరణం ఉండగా.. వర్తమానంలో కథను నడుపుతూ మహిళలను బాధితులుగా చూపిస్తూ.. పురుషులను విలన్లుగా ప్రొజెక్ట్ చేస్తూ 'పరదా' చిత్రాన్ని నడిపించారు. సినిమా అంతా ఇలాగే వన్ సైడెడ్ గానే సాగుతుంది. ఈ విషయంలో సర్దుకోగలిగినా.. గ్రామంలో జరిగే వ్యవహారాలు మాత్రం అతిశయోక్తిలా అనిపిస్తాయి. పరదా తీస్తే ఆత్మాహుతి అంటూ మరీ విడ్డూరంగా అనిపించే పాయింటు మీద కథను నడిపించడంతో దాని తాలూకు ఎమోషన్ ప్రేక్షకులకు పట్టడం కష్టమవుతుంది. కాన్సెప్ట్ కొత్తగా ఉండడం వల్ల ప్రథమార్ధంలో కొన్ని సన్నివేశాల వరకు ప్రేక్షకుల అటెన్షన్ రాబడుతుంది 'పరదా'. కథానాయికకు ఒక ఫేమస్ ఫొటోగ్రాఫర్ వల్ల ఇబ్బంది తలెత్తుతుంది. ప్రస్తుత పరిస్థితుల్లో అలాంటి ఒక వ్యక్తిని వెతుక్కుంటూ వెళ్లి కలవడం పెద్ద విషయమే కాదు. ఐతే దాని మీదే గంటకు పైగా స్టోరీ నడిపించాలనుకోవడం దర్శకుడు చేసిన పెద్ద రిస్క్. ఈ రిస్కుని ఛేదించడానికి అవసరమైన పకడ్బందీ కథనం ఇందులో మిస్సయింది. కొన్ని సన్నివేశాలు హృద్యంగా అనిపించినా.. తర్వాత ఏం జరుగుతుందనే ఆసక్తి రేకెత్తించేలా కథనం సాగకపోవడం ప్రతికూలమైంది.

ఒక జర్నీలో మనిషి పరివర్తన చెందడం అనే చాలాసార్లు చూసిన పాయింట్ మీద నెమ్మదిగా కథనాన్ని నడిపించాడు దర్శకుడు. అక్కడక్కడా కొన్ని సీన్లు ఇంట్రెస్టింగ్ గా అనిపించినా.. నరేషన్లో వేగం లేకపోవడం.. కథ పెద్దగా ముందుకు కదలకపోవడం సమస్యగా మారింది. ఫస్టాఫ్ లో కథ పరంగా కొన్ని మలుపులుండడం.. సన్నివేశాల్లో కొంచెం వేగం ఉండడం వల్ల కొంత ఎంగేజ్ చేసినా.. రెండో అర్ధం మాత్రం నిరాశపరుస్తుంది. 'పరదా' క్లైమాక్స్ ఏంటన్నది చాలా ముందుగానే ఒక అంచనా వచ్చేసేలా ద్వితీయార్ధంలో కథనం నడుస్తుంది. ముగింపు సన్నివేశాలు అంచనాలకు తగ్గట్లే సాగినప్పటికీ హృద్యంగా అనిపిస్తాయి. కానీ ఓవరాల్ గా సినిమా మీద అభిప్రాయం మారిపోదు. కాన్సెప్ట్ కొత్తగా ఉంటే సరిపోదు.. అది ప్రేక్షకులు రిలేట్ చేసుకునేలా ఉండాలి. బిలీవబిలిటీ అనేది కూడా చ్ఛాలా కీలకం. అది లేకపోవడం వల్ల 'పరదా'కు . సందేశాన్ని సుగర్ కోటెడ్ గా ఇస్తే బాగుండేది కానీ.. మొదట్నుంచి చివరి వరకు ఏదో పాఠం చెబుతున్నట్లుగా సన్నివేశాలను తీర్చిదిద్దారు. మహిళల సమస్యలు.. వారి సాధికారత మీద తీసుకున్న క్లాస్ ఓవర్ డోస్ అయిపోయి సినిమా ప్రీచీగా తయారైంది.

**నటీనటులు:**

'పరదా'లో పెర్ఫామెన్సుల పరంగా ఏమీ లోటు లేదు. అనుపమ పరమేశ్వరన్ సుబ్బలక్ష్మి పాత్రను ఎంతో ఇష్టపడి.. ఓన్ చేసుకుని చేసిందని అడుగడుగునా తెలుస్తుంటుంది. ఆ పాత్ర కోసం ఆమె పూర్తిగా అవతారం మార్చుకుని.. చక్కగా హావభావాలు పలికిస్తూ ఆకట్టుకుంది. చాలా త్వరగా అనుపమను మరిచిపోయి సుబ్బుతో కనెక్ట్ అయిపోతాం. తీవ్ర మనోవేదన అనుభవించే సన్నివేశాల్లో అనుపమ నటన కట్టిపడేస్తుంది. టాలెంటెడ్ మలయాళ నటి దర్శన రాజేంద్రన్ కీలక పాత్రలో రాణించింది. కొన్ని సన్నివేశాల్లో తన ప్రత్యేకతను చాటుకుంది. ఐతే ఆ పాత్ర ఇంకా బలంగా ఉండాల్సిందనిపిస్తుంది. రత్నం పాత్రలో సంగీత కూడా ఆకట్టుకుంది. ఆ క్యారెక్టర్ కు ఆమె ఒక నిండుదనం తెచ్చింది. హీరోయిన్ తండ్రి పాత్రలో బలగం నటుడు.. ఆమె ప్రేమికుడిగా రాగ్ మయూర్ కూడా బాగా చేశారు. క్యామియో రోల్ లో గౌతమ్ మీనన్ మాత్రం పెద్దగా ఇంపాక్ట్ వేయలేకపోయాడు.

**సాంకేతిక వర్గం:**

టెక్నికల్ గా 'పరదా'లో మంచి ప్రమాణాలు కనిపిస్తాయి. గోపీసుందర్ మంచి పాటలు.. నేపథ్య సంగీతంతో సినిమాకు బలమయ్యాడు. మృదుల్ ఛాయాగ్రహణం కూడా బాగుంది. చిన్న బడ్జెట్ సినిమా అయినా విజువల్స్ బాగున్నాయి. ప్రొడక్షన్లో క్వాలిటీ కనిపిస్తుంది. పూజిత శ్రీకంటి.. ప్రహాస్ బొప్పుడిలతో కలిసి ప్రవీణ్ కాండ్రేగుల రాసిన స్క్రిప్టులో విషయం ఉంది. కానీ ఈ కథకు వర్తమాన నేపథ్యాన్ని తీసుకోవడం మైనస్ అయింది. వెనుకటి కాలం కథగా.. నాగరికతకు దూరంగా ఉన్న ప్రపంచంలో దీన్ని ప్రెజెంట్ చేసి ఉంటే ప్రేక్షకులకు భిన్నమైన అనుభూతి కలిగేదేమో. వెరైటీ కాన్సెప్ తీసుకున్నా.. ట్రీట్మెంట్ విషయంలో రొటీన్ టెంప్లేట్ ఫాలో అయిపోవడంతో 'పరదా' ఎఫెక్టివ్ గా తయారు కాలేకపోయింది.

# రీ రిలీజ్‌లో బిగ్ డిజాస్టర్



టాలీవుడ్‌లో రీ రిలీజ్ ట్రెండ్ ఇప్పుడు కామన్ అయింది. చిన్న సినిమాలు కానీ, పెద్ద సినిమాలు కానీ స్టార్ హీరోల పాత హిట్స్‌ని మళ్లీ థియేటర్లలో చూపించి ఫ్యాన్స్‌కి ఫెస్ట్ ఇవ్వడం ఆచారంగా మారిపోయింది. చాలా సందర్భాల్లో ఈ రీ రిలీజ్‌లు మంచి రికార్డులు కూడా సాధించాయి. కానీ అన్ని సినిమాలు అదే రేంజ్ రిస్పాన్స్‌ను అందుకోవడం లేదు. ఈ సారి మెగాస్టార్ చిరంజీవి సినిమాకు సంబంధించిన రీ రిలీజ్ ఫలితం మాత్రం పూర్తిగా నిరాశపరిచింది.మెగాస్టార్ చిరంజీవి 70వ బర్త్‌డే సందర్భంగా పాత సినిమా స్టాలిన్‌ని 4K వెర్షన్‌లో రీ రిలీజ్ చేశారు. ఫ్యాన్స్‌కి ఇది ఓ గిఫ్ట్ అవుతుందని అనుకున్నారు. కానీ ఆ అంచనాలకు విరుద్ధంగా ఆ సినిమాకు వచ్చిన రెస్పాన్స్ అంతగా లేకపోవడం షాకింగ్‌గా మారింది. స్టాలిన్ రీ రిలీజ్‌కు మొదటి రోజే ఫ్యాన్స్ నుండి పెద్ద రెస్పాన్స్ రాలేదు.కొన్ని షోలకు మాత్రమే డీసెంట్ ఆక్యుపెన్సీ కనిపించింది. అదికాక అనేక చోట్ల షోలు మొదలవ్వకముందే క్యాన్సిల్ అయ్యాయి. ఆడియన్స్‌లో ఎలాంటి ఆసక్తి కనిపించకపోవడంతో బుకింగ్స్ లేకపోవడం ప్రధాన కారణం. ఈ పరిస్థితి ఫ్యాన్స్‌కే షాక్ ఇచ్చింది. ఇకపోతే ఈ ఫలితాన్ని కొంతమంది ముందే ఊహించారు. ఎందుకంటే స్టాలిన్ అనౌన్స్ చేసినప్పటి నుంచే ఫ్యాన్స్‌లో హైప్ కనిపించలేదు.పోస్టర్లు, అప్‌డేట్స్‌తోనూ పెద్ద ఎక్సైట్మెంట్ రాలేదు. దాంతోనే రీ రిలీజ్ ఫలితం సాధారణంగా ఉంటుందని అప్పటికే చెప్పుకున్నారు కొందరు. ఇప్పుడు అదే నిజమైంది. స్టాలిన్ సినిమాను ఏఆర్ మురుగదాస్ దర్శకత్వంలో 2006లో విడుదల చేశారు. అప్పట్లో ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద అంతగా ఆడలేదు. ఇక రీ రిలీజ్‌లో పెద్దగా మ్యాజిక్ ఏమి జరగలేదు.మొత్తానికి మెగాస్టార్ చిరంజీవి బర్త్‌డే స్పెషల్‌గా వచ్చిన స్టాలిన్ 4K రీ రిలీజ్ ఫ్యాన్స్‌ను నిరాశపరిచింది. రీ రిలీజ్ కలెక్షన్స్ లలో కనీసం టాప్ 20లో కూడా లేదని టాక్. వాల్తేరు వీరయ్య, భోళా శంకర్ వంటి సినిమాల తర్వాత మెగాస్టార్ నుంచి కొత్త ప్రాజెక్టుల కోసం ఎదురుచూస్తున్న ఫ్యాన్స్‌కు ఈ రీ రిలీజ్ అసలు హంగామా చేయలేకపోయింది. ఇక నెక్స్ట్ మెగాస్టార్ నుంచి అనిల్ రావిపూడి దర్శకత్వంలో తెరకెక్కుతున్న శివశంకర వరప్రసాద్ గారు అనే సినిమా రానుంది.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY CHALLA SRIKANTH, PRINTED AT SRINIVASA PRINTERS D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA WEST,(U) VILLAGE, BAPATLA -522101, GUNTUR DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA -522101 GUNTUR DISTRICT, ANDHRA PRADESH,
EDITOR : CHALLA SRIKANTH, RNI : APBIL / 2023 / 86665, CELL: 6281086394 , EMIL SRIKANTH9550389070@GMAIL.COM